# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 23 ❖ Issue - 2 ❖ September 2014





# బాపుకు తానా అక్షర నివాళి



సంతకం అక్కర్లేని చిత్రకారుడు, టైటిల్ కార్డు అక్కర్లేని చలనచిత్ర దర్శకుడు, తెలుగు అక్షరాన్ని, తెలుగు పుస్తకాన్ని, తెలుగు సంస్కృతిని నిరతరసాధ్యంగా సుసంపన్నం చేసిన మహా కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞావంతుడు, తెలుగుజాతి గర్వించదగ్గ మహామనీషి, మన బాపు మనల్ని ఈరోజు విషాదంలో వదిలేసి స్వర్గంలో ఉన్న తన ప్రాణమిత్రుణ్ణి, జీవితభాగస్వామిని కలవడానికి వెళ్ళిపోయారని తెలుపటానికి చింతిస్తున్నాము.

డెబ్భై సంవత్సరాలుగా తెలుగు సంస్కృతిని దృశ్యపరంగా సుస్థిరం చేసిన శ్రీ బాపు (సత్తిరాజు లక్ష్మీనారాయణ) **1933** డిసెంబరు **15**న నర్సాపురంలో మాతామహుల ఇంట జన్మించారు. స్వస్థలం కంతేరు కాని మద్రాసులో పెరిగారు. తండ్రిగారి కోరిక మేరకు లా చదివినా, చిత్రకారునిగానే ఆయన జీవితం కొనసాగించారు. ప్రియమిత్రుడు ముళ్ళపూడి వెంకటరమణతో కలసి పత్రికా రంగంలో సంచలనం సృష్టించారు. అడ్వర్టైజింగ్ రంగంలో ఉన్నత పదవులు నిర్వహించినా, పత్రికారంగంపై మోజుతో జ్యోతి మాసపత్రికను స్థాపించారు. **1967**లో దర్శకత్వం వహించిన తొలిచిత్రం సాక్షితోనే ఉత్తమశ్రేణి దర్శకుడిగా గుర్తించబడ్డారు. ముత్యాలముగ్గు, సీతాకల్యాణం వంటి చిత్రాలతో అంతర్జాతీయ ప్రఖ్యాతి గడించారు. రెండు జాతీయ అవార్డులు, ఐదు నంది అవార్డులు ఆయనను వరించాయి. తాష్కెంట్, లండన్, చికాగో వంటి అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ఆయన చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. ఆయన చేతివ్రాత కంప్యూటర్ ఫాంట్‌గా స్థిరపడింది. బాపు బొమ్మ అందమైన ఆడపిల్లకు పర్యాయపదంగా మిగిలింది. చిత్రకారుడిగానే కాక వ్యంగ్యచిత్రకారుడిగా కూడా ఆయన ప్రసిద్ధులు.

తానా తొలిరోజుల నుండి, బాపుకు తానాతో ప్రగాఢ అనుబంధం ఉంది. **1985**లో లాస్ ఏంజెల్స్‌లో జరిగిన తానా మహాసభలలో ముఖ్య అతిథిగా తానా ఆయనను గౌరవించింది. బాపు బొమ్మ, రమణ రచనల మొదటి ప్రచురణల స్వర్ణోత్సవాన్ని **1995**లో దశమ తానా మహాసభలలో (చికాగో) తానా ఘనంగా నిర్వహించటం తెలుగుదేశంలో అందరికీ స్ఫూర్తి కలిగించింది. ఆ స్వర్ణోత్సవాల్లో భాగంగా బాపు-రమణలపై తానా ప్రత్యేకంగా ప్రచురించిన, బొమ్మా-బొరుసు అనే పుస్తకం బహుళ ప్రచారం పొందింది. తానాపత్రికకు ప్రత్యేకంగా శ్రీ బాపు రామాయణం, కృష్ణలీలల బొమ్మల సీరియల్స్ అందించారు.

శ్రీ బాపు నిర్యాణం మిగిల్చిన లోటు పూడ్చలేనిది. కాని తెలుగువారి మనసుల్లో, తెలుగు సాంస్కృతిక ప్రపంచంలో ఆయన స్థానం శాశ్వతమైనది. శ్రీ బాపు కుటుంబసభ్యులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారి అభిమానులకు తానా తరపున ప్రగాఢ సంతాపం తెలియ చేస్తున్నాము. శ్రీ బాపు ఆత్మకు శాంతి లభించాలని కోరుకుంటున్నాము.

మోహన్ నన్నపనేని, జంపాల చౌదరి





# సంపాదకీయం

వేసవి ముగిసింది. పిల్లలు బడులకీ, కాలేజీలకీ తిరిగి వెళ్ళారు. ఆటపాటలతో, బార్బెక్యూ పార్టీ సందోహాలతో త్రుళ్ళిపడిన ముంగిళ్ళు చదువుల గాంభీర్యతని సంతరించుకుంటున్నాయి.

ఈ వేసవిలో దేశవ్యాప్తంగా తానా అనేక కార్యక్రమాలు నిర్వహించింది. శ్రీ భద్రాచల సీతారామకళ్యాణం నిజంగా ఒక అద్భుతమైన పండుగ సందర్భమే కాక చక్కని సాంస్కృతిక విశేషము కూడాను. ఎందుకంటే, తెలుగువారి గుండెల్లో రామయ్య, సీతమ్మ అంత పదిలంగా గూడు కట్టుకుని ఉన్నారు మరి. భద్రాచల ఆలయం నుంచి వచ్చిన అర్చకస్వాముల బృందం అందరికీ సులభంగా అర్థమయ్యే వ్యాఖ్యానంతో, సాంప్రదాయబద్ధంగా ఈ వేడుకని నిర్వహిస్తూ ఉన్నారు. మీ ఊరిలో గనక ఈ ఉత్సవం జరుగుతున్నట్లయితే తప్పక పాల్గొనమని నా అభ్యర్థన.

ఇటీవల డిట్రాయిట్‌లో జరిగిన ఆటల పోటీల సందర్భంగా తానా నాయకత్వ బృందం చాలామంది మా ఊరికి విచ్చేశారు. కొంతమందిని మొదటిసారిగా కలిసిన సంతోషం, చాలామందిని మళ్ళీ కలుస్తున్న ఆనందం. సరదాలు, ఛలోక్తులు, సంభాషణలతో బాటుగానే సంస్థ బాగోగులను గురించిన చర్చలు కూడా వాడిగా వేడిగా జరిగాయి. తద్వారా రూపుదిద్దుకుంటున్న కొత్త కార్యక్రమాలు త్వరలోనే మీ ముందుకు వస్తాయి.

తానాపత్రికని నా బుజాలమీదికెత్తుకుని సరిగ్గా ఒక సంవత్సరం పూర్తయింది. వెనక్కి తిరిగి చూసుకుంటే .. కొన్ని విజయాలు తృప్తినిస్తున్నా, మరి కొన్ని అంశాలు ఇంకా మెరుగుపరచవలసిన అవసరాన్ని గుర్తు చేస్తూ కర్తవ్యబోధ చేస్తున్నాయి. అమెరికా నించి రాస్తున్న రచయితలకి పెద్ద పీట వెయ్యాలనేది మా సంకల్పం. యువత గొంతు బలంగా వినిపించాలనేది మా దృఢ నిశ్చయం. ఈ రెండు అంశాలలోనూ కొంతవరకు సఫలత సాధించాము అనుకుంటున్నాను.

తెలుగులో రాస్తున్న తొలితరం వారికీ, ఇంగ్లీషులో మాత్రమే రాయగలిగిన యువతరం వారికి కూడా ఈ సందర్భంగా మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. కథ, కవిత, వ్యాసం, ఆలోచనలు, అభిప్రాయాలు– రూపం ఏదైనా సరే– ఇంగ్లీషులోనూ తెలుగులోనూ– ఆసక్తి రేకెత్తించే రచనలని ఆహ్వానిస్తున్నాం.

మీ
నారాయణస్వామి
సంపాదకుడు

తానా పత్రిక
Volume-23 Issue-2
September 2014

*

దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్

*

ప్రధాన సంపాదకులు/*Chief Editor*
డా. చౌదరి జంపాల
**Dr. Chowdary Jampala**
నిర్వాహక సంపాదకులు/*Executive Editor*
నారాయణస్వామి శంకగిరి
**Narayanaswamy Sankagiri**
సహాయ సంపాదకులు/*Associate Editor*
శ్రీనివాసులు బసాబత్తిన
**Sreenivasulu Basabathina** (USA)
నవీన్ వాసిరెడ్డి
**Naveen Vasireddy** (India)

***Editor's contact information:***
**Narayanaswamy Sankagiri**
1872 Squirrel Valley Drive
Bloomfield Hills MI 48304
Phone: (248) 495 7629
Email: editor@tana.org

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

# తానా పత్రిక

***Cover***
***Sri Sitarama Kalyanam***

| | | |
|---|---|---|
| సంపాదకీయం | ... | 3 |
| తానా అధ్యక్షులు మోహన్ నన్నపనేని లేఖ | ... | 6 |
| Bhadrachala Sri Sitarama Kalyanam Across America | ... | 8 |
| అమెరికా కబుర్లు | ... | 13 |
| TANA Leadership Rises up to the ALS Ice Bucket Challenge | ... | 16 |
| Resolve, Thy Name is Kamala - *Kamala Kanneganti* | ... | 18 |
| Millennials are the Future of America - *Adi Sathi* | ... | 20 |
| రాస్‌బెర్రీ పై కంప్యూటర్ భాను గౌడ | ... | 22 |
| 'గీతా(నా)ంజలి-1' గీత రచన పోటీ | ... | 26 |
| మా జ్ఞాపకాలలో చేరా... - మద్దిపాటి కృష్ణారావు | ... | 27 |
| ఎందుకు గుర్తుకొస్తుంది? - వంశీ మాగంటి | ... | 30 |
| మహామనీషి - విశ్వనాథ సత్యనారాయణ | ... | 32 |
| చేమకూర వేంకటకవి విజయవిలాసం కవి భక్తి - ప్రభు భక్తి - డా॥ అక్కిరాజు సుందరరామకృష్ణ | ... | 36 |
| కవిత - మా స్నేహం రాధిక రిమ్మలపూడి | ... | 41 |
| కథ- కప్పడాలు - తోలేటి జగన్మోహనరావు | ... | 42 |

# THE BEST OF BHIMAS' FLAVORS NOW IN EVERY HOME.

Thirupathi BHIMAS® MASALA




**Bring home the traditional flavour of Bhimas**

Bhimas' has never failed to tickle the palate of its patrons with its distinct sambar, rasam, idli chilli and dhal powders. Legend has it that a trip to the temple town of Tirupati isn't complete until a meal at Bhimas Hotel is done with. Let these legendary flavours be a part of your home menu. Bhimas and none other.

THIRUPATHI BHIMAS

**Thirupathi Bhimas Spice & Foods Pvt Ltd, India.**
For Trade Inquiries Please Contact: **Sourish International Foods LLC.**
Contact Person: GEETHANJALI DEVI
Ph: # 201 820 4198 | e-mail: githa_d@yahoo.com

*President*
**Mohan Nannapaneni**
(508) 612-6676; president@tana.org

*Executive Vice President*
**Dr. V. Chowdary Jampala**
(937) 475-7809; evp@tana.org

*Secretary*
**Satish Vemana**
(703) 731-8367; secretary@tana.org

*Treasurer*
**Madhu Tata**
(678) 755-6227; treasurer@tana.org

*Joint Secretary*
**Subbarao Kolla**
(703)728-1573

*Joint Treasurer*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709

*Chairperson, Board of Directors*
**Dr. Naren Kodali**
(703) 371-5029

*Chairperson, Foundation*
**Jay Talluri**
(631) 523-1999

*Immediate Past President*
**Prasad Thotakura**
(817) 300-4747

*Regional Representatives*
**Anil Lingamaneni** - Canada
(647) 709-9999

**Vijay Gudiseva** - Capital
(703) 400-5047

**Prasad Kolli** - Great Plains
402-201-2276

**Ravi Potluri** - Mid-Atlantic
(267) 252-2496

**Rajani Akurati** - Midwest
(630) 674-4633

**Rao Yalamanchili** - New England
(203) 815-7627

**Jogeswararao Peddiboyina** - North
(248) 946-1520

**Mahidhar Reddy** - Northwest
(425) 802-0219

**Sekhar Kolla** - Rocky Mountains
(480) 252-0210

**Goutham Kumar Gurram** - Southeast
(404) 916-9899

**Dr. Rajesh Adusumilli** - Southwest
(732) 406-6980

**Bhakta Balla** - West
(408) 431-7849

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

**(A 501(c)(3) Certified Nonprofit Organization, Established in 1977**

***Our Mission***

**"To identify and address social, cultural and educational NEEDS of North America Telugu Community in particular and Telugu people in general"**

**Web: www.tana.org    email: info@tana.org**

## అధ్యక్షుని లేఖ

తానా సభ్యులకూ, శ్రేయోభిలాషులకూ నమస్కారం.

శ్రీ సీతారాముల కళ్యాణం అంటే లోకకళ్యాణమే. ప్రజలందరికీ సుఖశాంతులను ప్రసాదిస్తూ, లోకానికి శుభాన్ని కలుగజేస్తూ, భక్త జనులందరూ సులభంగా పాల్గొనటానికి వీలైన చక్కని వేడుక ఇది. ఎవరికి అందుబాటులో ఉన్న విధంగా వారు ఈ కళ్యాణాన్ని జరుపుకుంటూ ఉన్నా, భద్రాచలంలో జరిగే కళ్యాణమే తెలుగువారికి ఆదర్శంగా వెలుగొందుతూ ఉన్నది. అటువంటి శ్రీ భద్రాచల సీతారామ కళ్యాణాన్ని, మన అమెరికా తెలుగు వారందరూ కూడా చూసి, పాల్గొని, తత్ఫలితమైన శుభాశీస్సులను పొందాలని సంకల్పించి, చాలా వ్యయప్రయాసలకి ఓర్చి తానా ఈ మహోత్సవాన్ని తలపెట్టింది. భద్రాచలం నుంచి వేద పండితులను, అర్చక మహాస్వాములను, ప్రత్యేక ఉత్సవమూర్తులను తీసుకొని వచ్చి అమెరికా అంతటా శ్రీ సీతా రామచంద్ర కళ్యాణాలు జరపటాన్ని ఎంతోమంది ప్రశంసిస్తున్నారు.

ఇప్పటివరకూ కళ్యాణాలు జరిగిన డిట్రాయిట్, కొలంబస్, షికాగో, క్లీవ్ లాండ్, జాక్సన్ విల్, ఓర్లాండో, కనెక్టికట్, ఆల్బనీ, బోస్టన్ నగరాలలో అద్భుతమయిన జన స్పందనతో పాటు పాల్గొన్న ప్రతివారు తానా మరొక మంచి కార్యక్రమాన్ని అందించినందుకు కొనియాడుతున్నారు. ఈ కళ్యాణాన్ని చక్కగా నిర్వహించ

టానికి సేవా సహకారాలు అందించిన స్థానిక దేవాలయాల పాలకవర్గానికి, మన తానా కార్యకర్తలకూ, దాతలకూ ధన్యవాదాలు. మొత్తం కార్యక్రమానికి సంచాలకులుగా ఉన్న చెన్నూరి సుబ్బారావు గారికి ముందస్తు అభినందనలు.

గత సంవత్సరం లాగానే తానా, డీటీయే కలిసి నిర్వహిస్తున్న ఆటల పోటీలు డిట్రాయిట్‌లో ఈసారి కొత్త రికార్డులకు చేరుకున్నాయి. స్థానిక నిర్వాహకులకు అభినందనలు. రానున్న తానా మహాసభలకు ఇప్పటికే ఎంతోమంది ఉత్సాహాన్ని చూపటం తానా పట్ల ఉన్న జనాదరణకు కొలమానంలా కనిపిస్తోంది.

తెలుగు యువతీ యువకులు అనేక రంగాలలో మంచి ప్రతిభని చూపిస్తున్నారు. ఈ వేసవిలోనే అనేక శాస్త్రీయ నాట్య రంగప్రవేశాలకు, లేదా ఇతర కళా ప్రదర్శన కార్యక్రమాలకు హాజరయ్యాను. ఈ చిన్నారుల శ్రద్ధ, దీక్ష ముచ్చట గొలుపుతున్నాయి. వారికీ, వారి తలిదండ్రులకూ, గురువులకూ హార్దిక శుభాకాంక్షలు. మనవారి పిల్లలు చాలా మంది మొదటిసారిగా ఇల్లు వదిలి కాలేజి కేంపస్‌లకి ప్రయణమయి ఉంటారు గత కొద్దిరోజుల్లో. వారి కాలేజి ప్రస్థానం క్షేమంగా, విజ్ఞానదాయకంగా జరగాలని నా కోరిక.

సామాజిక రాజకీయ పరిస్థితులను గమనిస్తూ ఉంటే, బయట ప్రపంచం అంతటా, ఇక్కడ అమెరికాలోనూ ఆందోళన కలిగించే పరిణామాలు చాలా కనిపిస్తున్నాయి. సెయింట్ లూయిస్ సంఘటన ఒక ఉదాహరణ మాత్రమే. ఈ నేపథ్యంలో మనం మన తోటివారితో, బయటి సమాజంతో ఎలా ఉంటున్నామని జాగరూకతతో ఉండవలసిన అవసరం ఉన్నది. బయటివారి ప్రమేయం లేకపోయినా, ఏదో ఒక ప్రమాదం జరిగి మన తెలుగువారు గాయపడటమో చనిపోవటమో జరిగిన సంఘటనలు ఈమధ్యన కూడా మన దృష్టికి వస్తున్నాయి. వారిని ఆదుకోవటంలో తానా టీం స్క్వేర్ కమిటీ నిర్వాహకులు, కార్యకర్తలు, ముఖ్యంగా శ్రీకాంత్ పోలవరపు, అంజయ్య చౌదరి, అశోక్ కొల్లా, సురేష్ కాకర్ల నిర్విరామకృషికి ప్రత్యేక అభినందనలు. రోజు రోజుకీ పెరుగుతున్న కుటుంబకలహాల్లో అసహాయంగా ఉన్న అబలలకు తానా అండగా నిలుస్తున్నది. అందుకు ఎంతో విలువయిన సమయాన్ని సేవను అందిస్తున్న భానుమతిగారికి, చాందిని దువ్వూరి గారికి, లక్ష్మి దేవినేనిగారికి కృతజ్ఞతలు.

ప్రతి యేడూ ఈ సమయంలో జరిగే బ్యాక్‌ప్యాక్ పంపిణీ కార్యక్రమాలు ఇప్పటికే వివిధ నగరాలలో ఊపందుకున్నాయి. దీనితో పాటుగా అమెరికాలోనూ, మన మాతృభూమిలోనూ తానా నిర్వహిస్తున్న అనేక సేవాకార్యక్రమాలలో తానాతో చేయి కలపమని మీకందరికీ మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

మీ

మోహన్..

# Sri Sitarama Kalyanam Celebrations
## Across the USA




*We at TANA Patrika are happy to bring our readers a few glimpses of recently concluded festivities.*

***TANA has facilitated Sri Sitarama Kalyanam to be celebrated across the USA. On this occasion, TANA President, Mohan Nannapaneni observed that the divine couple, Sita and Srirama, represent an ideal of marriage to Telugu people. Though TANA had hosted events like Srinivasa Kalyanam in the past, this is the first time that an authentic Telugu temple celebration is being organized all across the US, the entire tour spearheaded by TANA. Mohan, in his message, expressed his sincere appreciation of the support from the various temples and local Telugu organizations. TANA committee members and volunteers are providing crucial support in their cities.***

***Subbarow Chennuri, editor and publisher of Telugu Times, is officiating as the national convener of this tour. He recounts it as his good fortune to be entrusted with such responsibility, which involved seeking permissions from various government agencies in the erstwhile A.P., and also seeking the sanction of the religious elders of the temple. He expressed satisfaction over the success of the concluded events and hoped that Telugu people will utilize the opportunity by attending the remaining programs in large numbers.***

## The Priests

A team of priests from the Bhadrachalam Temple is conducting this auspicious ceremony in thirteen cities, according to the authentic temple traditions, with consecrated moortis brought from Bhadrachalam.

The team is led by the head priest of Bhadrachalam temple, Sriman Podicheti Sitaramanujacharyulu. Senior priest and Vedic scholar, Sriman Gudimella Muralikrishnamacharyulu has been acting as the commentator, providing engaging and captivating commentary on the Kalyanam proceedings. Koti Ramasvarupa Raghavacharyulu, Koti Srimannarayanacharyulu and Perambudur Madanamohana charyulu assisted the head priest in conducting the ceremony efficiently.

## The Kalyanam Ceremony

The consecrated moortis of Srirama, Lakshmana, Sita and Hanuman are brought to the stage amidst applause from devotees, accompanied by all the royal signs of Srirama - the white umbrella, the flag, The Sankha and Chakra (conch and discus). The priests declare the sankalpam of the wedding, inviting the devotees to join. The divine captain Vishvaksena is worshipped, to remove all obstacles. Then Punyahavachanam is performed with raksha bandhanam and moksha bandhanam. All the materials used in the wedding process are sanctified during this process.

This opens the stage to the actual wedding, starting with the recitation of Kanyavaranams. The priests recite the lineage of both the bride and the groom. After appropriate steps, on the auspicious time, the priests place jeelakarra-bellam on the heads of Srirama and Sita moortis, signifying their union. The mangalyam is worshipped with appropriate vedic rituals and Mangalya dharanam is performed while the devotees rejoice with chants of Jaya Jaya Rama. They conduct playful events like banthulaata, with recitation of the Tamil poem "vaaranam aayiram" that was composed for Godadevi's wedding with Sriranganatha. The event concludes with offering of karpura neerajanam and benedictions from the four vedas.

## DETROIT, MI

Detroit Telugu community was fortunate to host and witness the very first Kalyanam in this auspicious tour. The event was celebrated in grand style at Sri Venkateswara Temple in Novi, MI on August 9. Prasad Pinnamaneni, Sarada Gullapalli, Udaya Kumar Chapalamadugu, Prasad Ravipati, Padma Sanam, Venu Suraparaju and several other trustees took active part in the event. Hundreds of devotees attended and sought the blessings of the divine couple. The proceedings and some of the back-





Detroit, MI



Columbus, OH



Columbus, OH



Detroit, MI



Cleveland, OH

ground stories were narrated in an engaging manner by Sriman Gudimella Muralikrishnamacharyulu.

### *COLUMBUS, OH*

Telugu association of Central Ohio (TACO) with the support of Bharateeya Hindu Temple has organised the Bhadrachala Sita Rama Kalyanam in Columbus, OH n Sunday, August 10.

TACO made elaborate arrangements in the Yaagsala Auditorium of Bharateeya Hindu Temple with beautiful decorations, a large specially built stage and seating arrangements for devotees. The Yaagasala located next to a lake and the good weather with cool breeze set a pleasant backdrop. More than 600 devotees, wearing traditional pattu sarees and pattu panchalu participated in the divine wedding. Traditional prasadam of panakam and vadaappu were distributed, the event concluding with Maha Prasadam. Many participating devotees expressed the joy they derived from attending the beautifully conducted event.

### *CHICAGO, IL*

The Hindu Temple of Greater Chicago (Lemont, IL) hosted the divine Bhadrachala Srisitarama Kalyanam on August 16. TANA President, Mohan Nannapaneni attended the event and presented the traditional new silk clothes to the divine couple. Leaders and members of other Telugu associations such as TAGC, TTA, ATA, and others too graced the occasion and took part in the celebration. TANA Foundation trustee, Hema Kanuru coordinated the local efforts that included beautiful stage decorations of the wedding venue.



*Chicago, IL*

Mohan Nannapaneni, along with the national coordinator, Subbarow Chennuri, expressed gratitude to the local organizers and volunteers who made the event a success.

### *CLEVELAND, OH*

Bhadrachala Srisitarama Kalyanam was conducted on August 17 at the Sree Venkatesvara Temple in Richfield, OH with great pomp and vigor. Local TANA volunteer, Ashok Kolla took the responsibility for organizing the event which was attended by several hundred devotees. Both the organizers and participants expressed satisfaction that such a rare event was celebrated in their city.

### *JACKSONVILLE, FL and ORLANDO, FL*

Shirdi Sai Society of Northeast Florida hosted the Bhadrachala Srisitarama

Kalyanam on August 23 in the Jacksonville area, while the program at Orlando was celebrated on August 24 by Hindu temple of Central Florida. Venkat Karnati and team organized the Jacksonville event. Srinivas Jarugula supervised the local facilities and more than 500 devotees have attended in both locations.



*Jacksonville, FL*

### *MIDDLETOWN, CT*

Telugu devotees of New York and Connecticut regions had the opportunity to witness Srisitarama Kalyanam on August 30 at the Sri Satyanarayana Temple (CVHTS). TANA Regional Representative, Ram Yalamanchili greeted the devotees and thanked the local organizers for their support. Over 150 families attended and took the blessings.



*Connecticut, NE*

## YET TO TAKE PLACE

***September 1***
Boston, MA: Shree Swaminarayan Temple, Lowell, MA;
**Ammani Dasari (781 264 2223)**

***September 7***
Charlotte, NC: Telugu Association of Greater Charlotte Area;
**Purushottam Gude (704 649 4440)**

*September 13*
Los Angeles, CA: Sri Lakshminarayan Mandir;
**Lakshman Koka (562 805 5652)**

***September 14***
San Jose, CA: Sunnyvale Hindu Temple;
**Raj Bhanot (408 687 1955)**




# Bone Marrow Registration Drive
## in Chicago




Certain blood related diseases such as leukemia can only be treated through bone marrow transplant which helps generate new healthy blood in the patient's body. A matching donor is more likely to be found from within the same ethnic group as the patient than from any other group. South Asian population in the United States is one of the fastest growing demographics but makes up a disproportionately small portion of bone marrow registered donors. Many South Asians in the United States with leukemia or a cancer of the blood are hard-pressed to find suitable donors.

TANA, alongwith SAMAR (a non-profit dedicated to bone marrow registry) organized a registration drive at the Hindu Temple of Greater Chicago in Lemont, IL on June 28. Anvesh Jalasutram spearheaded the effort, and necessary arrangements were made by TANA Regional Representative, Rajani Akurati. By the end of the drive, more than a hundred people added their names to the registry.

# Backpack Donation

## Dallas-Fort Worth, TX



Every year before the schools re-open in USA, TANA conducts backpack donation programs in various cities across the country. This program has been initiated by TANA several years ago to give back to the community where we live. Following the tradition, this year in the month of August, TANA Dallas team with the support of Telugu Association of North Texas (TANTEX) organized successful backpack programs in various schools in the Southwest region.



500 backpacks have been donated to needy children in the under privileged communities in City of Fort Worth, HED Independent School District in Euless, and Hope Medrano Elementary School in Dallas. For the donation program in Fort Worth, we partnered with Brighter Outlook Community Center. This program is attended by Fort Worth City Mayor Betsy Price, Texas State Representative Nicole Collier, City of Fort Worth Councilwoman Gyna Bivens and representatives from Dallas Cowboys and Home Depot. They all appreciated our backpack programs and our service initiative of "giving back to the community". Dallas City Council Member Adam Medrano attended the donation program in Dallas and appreciated TANA and TANTEX for this gesture of support and kindness which will provide the much needed initiative and good start for the needy families with children getting back to school. The students and faculty at these schools appreciated the generosity of Telugu community.

Speaking about the successful donation programs, Dr. Rajesh Adusumilli, TANA Southwest Regional Representative, thanked all the donors and volunteers who donated their money, time and energy to make this program successful. He also thanked Ramu Narne, Chairperson for TANA Backpack Program and TANA President Mohan Nannapaneni garu for their leadership in making this program a grand success.




# Blood Donation Drive in NJ

TANA Mid-Atlantic division, New Jersey team conducted blood drive along with SURE Vision Foundation a nonprofit organization on August 9th, 2014. Red Cross had performed the blood drive camp. There were more than 30 blood donor volunteers. With 'Give back to Community' as the slogan, New Jersey TANA team members Vidyadhar Garapati and Srinivas Oruganti organized this event under Regional Representative Ravi Potluri's leadership. Other TANA members NRC Naidu, Raghu Yeddulapalli, Sreedhar Vasireddy and a few others donated blood. TFAS Ex-President Manju Bhargava also attended the event, and her husband Mr. Mohan Bhargava donated blood for this noble cause. There were more than 30 individuals that donated blood. Our sincere thanks to TANA leadership President Mohan Nannapaneni, Secretary Satish Vemana garu for their encouragement and support.



## యువత ప్రతిభకి పట్టం

మన పిల్లలు ఎందరో అనేక రంగాలలో అసాధారణ ప్రతిభా పాటవాలని ప్రదర్శిస్తున్నారు.
ఇటువంటి అసాధారణ ప్రతిభావంతులెవరైనా మీకు తెలిస్తే దయచేసి మాకు తెలియ చెయ్యండి.
తానా పత్రికలో పరిచయం చేద్దాము.
***Please email to editor@tana.org***

# TANA Leadership Rises up to the ALS Ice Bucket Challenge

*The Ice Bucket Challenge, sometimes called the ALS Ice Bucket Challenge, is an activity involving dumping a bucket of ice water on someone's head to promote awareness of the disease amyotrophic lateral sclerosis (ALS, also referred to as motor neurone disease (MND), Lou Gehrig's disease) and encourage donations to research. Many members of TANA leadership, led by president, Mohan Nannapaneni, took up this challenge and posted pictures of themselves on Facebook, tagging more friends to support this good cause.*




*Anjaiah Chowdary Lavu*
*Atlanta, GA*



*Mohan Nannapaneni*
*Southborough, MA*



*Ratna Mulpuri*
*Brunswick, NJ*



*Subba Kolla*
*South Riding, VA*



*Padmana Sanam*, *Novi, MI*



*Rajesh Adusumilli*, *Dallas, TX*

*Cartoon by Mamatha Botchala*




**Mamtha is suffering from Brain Freeze**

# Resolve, thy name is Kamala!

*Kamala Kanneganti*



Like most kids born here, I had been looking forward to college ever since I could remember. The opportunity to live in a whole building filled with people my age and be out of the watchful eyes of my parents was very appealing. I never worried about the actual reason people go to college: to study.

Of course, I knew in the back of my mind that this exciting college life I dreamed of was just another, more difficult, stepping stone to my next goal - medical school. Because, you see, ever since I was young, medical school was seen as the natural progression: elementary school, middle school, high school, college, and then medical school. Since my mother was a doctor, I was exposed to the lifestyle. I saw many doctors working, and decided that becoming a doctor is a responsible and attractive future - a diverse field where I can help people directly.

In those days, applying to medical school appeared hazy and far away, but now I have reached the point where medical school is the next step and very real. Since I moved back home from college for the summer, a large percentage of the conversations between my parents and I have been centered on how I would get into medical school. I worry enough about this myself, but my parents seem to be able to vocalize all my thoughts and amplify my fears about the application process.

"He just got rejected by that medical school… what more can they be looking for? He has almost a perfect GPA and high percentile MCAT!"

"I was looking online… and I saw that this university has an average of 32 MCAT! You should make sure you spend next summer studying!"

"I was looking online… and I saw that medical schools have 1.5% acceptance rates! How will you get in?"

"Kamalamma…It's getting harder and harder to get into medical school… perhaps you should spend a summer in Africa doing volunteer work?"

As I was about to cross stitch a pillow with the saying 'Medical schools have a 1.5% acceptance rate', I found that this isn't actually true. Medical schools have a 43.1% acceptance rate, in that, out of all the medical school applicants, 43.1% end up matriculating into a medical school. However, the



***Kamala is a sophomore undergrad at the University of Michigan. She is going to be majoring in Neuroscience and is currently working in a lab. She is originally from Grosse Pointe Shores, Michigan.***

ominous 1.5% number comes from the number of applications in every cycle, not the students.

And as for medical school applications, what does a "successful" applicant have? From what I have researched (which has been a lot), applications need to have a competitive GPA and MCAT, as one might assume, but there is a lot of other extras that most people try to include. Hundreds of hours volunteering at a hospital, dozens of hours shadowing physicians, research papers, charity work in a third world country, invention of a new type of hospital scanner, and curing a version of cancer.

The last few may be an exaggeration, but at a competitive university like the University of Michigan, Ann Arbor, it can really feel that an application with all of these is the norm. As the elder child of a successful physician and a computer scientist, it feels that all the eyes are on me, waiting to see what kind of successful children these two highly successful people could churn out. In addition to this, many of my mother's colleagues and cousins have children my age, and it's a subtle competition between all of us to see who can make it to medical school. In reality, I am sure that people aren't watching me that closely, but that awareness and my dedication to my goal helps to drive me.

Since all of this pressure started to build up (even though the beginning of this article suggests otherwise) I decided to start making resolutions to relieve at least some of it. I'm about to enter my second year of undergrad and I have made a list of resolutions to help me focus on small achievements, instead of the lofty ultimate goal of getting into medical school. Hereby I resolve this year to be organized and neat; be healthy; and not fall behind on my school work.

To remind myself, I keep sticky notes around myself and on my computer. If I ever get lazy or unmotivated, I can look around myself for my self-motivation and find it peeking out behind my biology book, on my ceiling, or inside my closet. It reminds me to take each day one at a time, but to never lose sight of my larger goals and aspirations. Or if my own fountain of motivation has run dry and the situation is dire enough, I can call home and hear my parents lovingly remind me about the neighbor's boy doing volunteer work in Timbuktu and ask me, with just the right hint of worry, how my biology class is going.



# Millennials are the Future of America

*Adi Sathi*

Leaving high school, I remember knowing very little about American politics. Everything I knew was based on are quired basic level civics class and my participation in our school's mock election that happened during presidential election years. I also remember winning the election to be my senior class vice president, but looking back, that election was not really political; it was a glorified popularity contest.What I do remember was being taught about the apathy that the American electorate has towards politics in general. Recently, both the Congress and the President seem to haveconsistently low approval ratings and the gridlock between the Republicans and the Democrats creates an underproductive government.

With so many problems in the system, you may ask yourself why, as a young person, you would want to care about American politics. In my opinion, there are three main answers to this question. For one, millennials are a large part of the electorate, but typically do not vote; if young people were to become more organized, politicians would care more about their vote, and, therefore, about their issues. This would mean that for youth related issues, such as higher education, elected officials would have to be more considerate of the millennial voice. As of now, education policyis not usually made to be a priority by policy makers because they know that it will have minimal effect on their re-election campaigns. Increasing the strength of the youth vote will make them care.

Secondly, it is important to note that it is only a matter of time before today's millennials are the politicians, business leaders, and entrepreneurs of






tomorrow. Getting them engaged early on can only lead to a better governmental system in the future. Lastly, most people only pay attention to politics at the national level and tend to discount the power of state and local government. The impact that an increase in the millennial voter base will have on the national scale can be multiplied significantly at the state and local levels.Also, more than 48 percent of the 113th U.S. Congress was previously elected to servein the state legislature, so engaging with them at an early stage of their political career will have long term benefits.

Looking back, I wish I would have been more engaged with American politics at a younger age. I now recognize the influence that government has on our day-to-day lives. Mobilizing the millennial vote will have both short and long term impacts on the political system at the local, state, and national level. If this happens, I believe that the future political leaders of America will be more engaged with youth interests and create more impactful change for our future generations to come.



**Adi Sathi**

*Executive Director,*
*Association of Big Ten Students*
*BA '13/MSW '14, University of Michigan*

*Adi Sathi is a graduate student at the University of Michigan where he also finished his undergraduate degree in political science in May of 2013. He was elected in August of 2013 to serve as the Executive Director of the Association of Big Ten Students to represent the voice of over 540,000 students from the 14 schools in the Big Ten conference. He was also elected to be one of the youngest members of Michigan's 11th Congressional District Republican Committee (CDRC), a 25 person committee that is dedicated to electing Republican candidates at all levels within the congressional district. Because of his political activism, Adi was recognized by Red Alert Politics on their '30 Under 30' list for 2014.*



# రాస్‌బెర్రీ పై కంప్యూటర్




భాను గెడ

ఇరవై సంవత్సరాల క్రితం భారతదేశంలో ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకి ,అందులో ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్సు సబ్జెక్టులు చదివే విద్యార్థులకి ఒక ఇబ్బంది వుండేది, ఫలానా విద్యుదయస్కాంత తరంగాలు ఇలా ప్రవహించేవి అని చెప్పితే నమ్మటం తప్ప వాటిని చూడటానికి ఏమన్నా పరికరం ఉందా అంటే సమాధానం లేదు. అంటే వేరే దేశాలలో విద్యార్థులు ఆ తరంగాలని చూసి శాస్త్రాన్ని ఆకళింపు చేసుకునే వారనుకుంటున్నారా? లేదండి, అవి ఎవరి కంటికి కనపడవు, కాని ప్రవహిస్తూనే వుంటాయి. ఇటివలే వాటిని కంటితో చూసే పరికరాలను కనిపెట్టారు. విచిత్రమేమిటంటే మొన్నమొన్నటిదాక ఈ తరంగాలని కంటితో చూసే భాగ్యం లేకుండానే శాస్త్రవేత్తలు ఆ తరంగాలపై రకరకాల సూత్రాలను కనిపెట్టారు. ఇక భౌతికమైన వస్తువులు కంప్యూటర్లు, కార్లు, మొబైల్ ఫోనులులాంటి వాటిని వీక్షించి, స్పృశించి ప్రయోగిస్తే గాని మనకు త్వరగా విషయం అర్థంకాదు. ముఖ్యంగా కంప్యూటర్ మనము రోజు వాడే పనిముట్టుగా మారింది. కంప్యూటర్లో వున్న విడిభాగాలు మనకి అన్ని తెలియవు. కొన్నింటి గురించి మనం చదువుకున్నా కంప్యూటర్ డబ్బాలో అవి ఎక్కడ ఉంటాయో, ఎలా అమర్చారో తెలియదు. ప్రత్యక్షంగా వీటి గురించి తెలుసుకోవాలంటే ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుపై వున్న రకరకాల కంప్యూటర్ చిప్పులని చూస్తే అర్థం అవుతుంది. ఒక్క సర్క్యూట్ బోర్డు మాత్రమే కాదు దానితో అనుసంధించబడ్డ ఇతర భాగాలు ఎలా అమర్చబడ్డాయో ఈ విడిభాగాలన్నీ కలసి ఒక యంత్రంగా ఎలా పనిచేస్తాయో కంప్యూటర్ని తెరిచి చూస్తే తెలుస్తుంది. ఈ కంపూటర్లు మొదట చాలా పెద్దగా ఉండేవి. వీటిని అమర్చటానికి దాదాపు ఒక గది నిండిపోయేది. ఈ పెద్ద కంపూటర్లు వ్యాపారసంస్థల్లో, ప్రభుత్వరంగాలలో వాడేవారు. వీటిని కంప్యూటర్ తయారీసంస్థ IBM తయారుచేసేది. ఈకంప్యూటర్ వాడకం కేవలం వ్యాపారసంస్థలకే కాదు ఇంటిల్లిపాదికి కుడా వీటి అవసరం వుందని IBM గుర్తించి చిన్న కంప్యూటర్ తయారీ దిశగా పరిశోధన మొదలు పెట్టింది. మరి అవి మనకి పర్సనల్ కంప్యూటర్‌గా ఎలా రూపాంతరం చెందాయి అంటే సమాధానం 70 మరియు 80వ దశకంలో అమెరికాలోని చాలామంది కళాశాల విద్యార్థులు చేసిన కృషి.



### 1964లోని IBM సిస్టం 360

అప్పటి పిల్లలు కంప్యూర్‌కి కావలసిన మదర్ బోర్డు మరియు కంప్యూటర్‌కి మెదడులాంటిది అయిన ప్రాసెసర్‌ని అమర్చుకొని వివిధ ప్రయోగాలు చేసి

కంప్యూటర్‌ను చిన్నగా తయారుచేశారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ మరియు ఆపిల్ కంప్యూటర్ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ కూడా ఇలా చిన్న మదర్ బోర్డుని కొనుక్కొని వాటిపై ప్రయోగాలు చేస్తూ చాలా విషయాలు నేర్చుకున్నారు.

## Altair 800

అనేక వ్యక్తులు మరియు సంస్థల కృషితో 80వ దశకంలో వ్యక్తిగత కంప్యూటర్లు ఆవిర్భవించాయి.

http://americanhistory.si.edu/collections/search/object/nmah_334396

(http://www.altairkit.com/)


కాలక్రమేణ పర్సనల్ కంపూటర్లు మరింత చిన్నగా అవటం, వాటికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చెందటంతో 10వ తరగతి నుండి కళాశాలకు వెళ్ళే విద్యార్థులు ఇలా కంప్యూటర్ కిట్లు కొనుక్కొని వాటితో ప్రయోగాలు చేయటం తగ్గిపోయింది. ఇక స్మార్ట్‌ఫోనులు, టాబ్లెట్ల యుగం వచ్చాక కంపూటర్ రూపాంతరం చెంది అది ఒక సరుకుగా మారింది. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చెంది నేటి యువతరం వాటికి ప్రోగ్రాంలు రాయటం పై దృష్టి సారించారు కాని అసలు కంప్యూటర్ కాని లేదా టాబ్లెట్ కాని ఎలా తయారుచేస్తారో, వాటికి కావలసిన విడిభాగాల గురించి తెలుసుకోవటం తగ్గింది. ఈ పరిస్థితి ఇలా సాగితే రాబోయే తరాల విద్యార్థులలో ప్రయోగాలు చేసి కొత్త విషయాలని కనిపెట్టడం తగ్గిపోతుంది. బడిపిల్లల నుంచి కళాశాల విద్యార్థుల వరకు కంప్యూటర్ మదర్ బోర్డు




పై ప్రయోగాలు చేసే 70 మరియు 80వ దశకంతో పోలిస్తే నేటి పిల్లలు ప్రయోగాలు చేయటం తగ్గింది . దానివల్ల సృజనాత్మకత కూడా తగ్గే ప్రమాదం వుంది. ఈ సమస్యని గుర్తించి, ఇంగ్లాండ్‌లో రాస్‌బెర్రీ పై (Raspberry Pi) అనే సేవాసంస్థ పిల్లలకి పాఠశాల చదువులతో పాటు కాస్త కంప్యూటర్ పరిజ్ఞానం ఇవ్వటానికి పూనుకుంది. యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి కంప్యూటర్ ప్రయోగశాలలో మొదలయిన ఈ ఆలోచన. దాని ఫలితమే ఈ చిన్ని రాస్‌బెర్రీ పై కంప్యూటర్.

## రాస్‌బెర్రీ పై మోడల్ B

ఈ చిన్న క్రెడిట్‌కార్డు సైజు మదర్‌బోర్డు కంప్యూటర్‌కి ఒక టీవీ మరియు కీబోర్డ్, మౌస్ కలిపితే మీకు పూర్తిస్థాయి కంప్యూటర్ తయారవుతుంది. దీనితో పిల్లలు కంప్యూటర్ విడిభాగాల గురించి తెలుసుకుంటారు. కంప్యూటర్ ఎలా పనిచేస్తుంది? కీబోర్డ్ మరియు మౌస్ ఎలా కంప్యూటర్‌కి అనుసంధానించబడతాయి? కంప్యూటర్ నుండి వీడియో మానిటర్‌కి ఎలా వెడుతుంది? కంప్యూటర్‌కి కావలసిన విద్యుచ్ఛక్తి ఎలా వస్తుంది? లాంటి విషయాలు తెలియటమే కాకుండా ఈ కంప్యూటర్ ప్రోగ్రాములు ఎలా రాయాలి? కంప్యూటర్‌ని ఎలా వాడుకోవాలి అన్న సహజ కుతూహలం




పిల్లలకి ఈబుల్లి కంప్యూటర్ కలుగజేస్తుంది. మరి ఈ కంప్యూటర్ ధర ఎంత అనుకుంటున్నారా? కేవలం 35 డాలర్లు. 2013లో మొదట తయారుచేసిన ఈ బుల్లి కంప్యూటర్‌ని రెండవసారి మార్పులతో 2014లో విడుదల చేశారు.

మీ పిల్లలు పాఠశాలలో గణిత మరియు సాంకేతిక శాస్త్రాలలో ఉత్సాహం చూపిస్తే ఈ బుల్లి కంప్యూటర్ వారి భవిష్య కళాశాల చదువులకి చాలా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం కళాశాలలో వున్న పిల్లలకి ఈ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ తయారుచేస్తే కంప్యూటింగ్ గురించి మరికొంత అవగాహన పెరుగుతుంది. చివరిగా ఒక్క విషయం మాత్రం మరిచిపోవద్దు- కీబోర్డ్, మౌస్ మరియు మానిటర్ మాత్రం మీరే తెచ్చుకోవాలి.

## యువ రచయితలు కావాలి

*హైస్కూలు, కాలేజి విద్యార్థులైన తెలుగు యువత నించి కథలు, కవితలు, వ్యాసాలు ఆహ్వానిస్తున్నాం. తెలుగులో కానీ, ఇంగ్లీషులో కానీ రాయవచ్చు. వివరాలకు-*

***editor@tana.org***

## *LOOKING FOR YOUNG WRITERS*

*TANA Patrika is looking for fresh writing from young Telugu people. If you are aged between 15 and 25 years, we want to read your submissions "Any topic Any genre/format " Essay, Musings, Story, Poem. Share your thoughts with us. Send your submissions to editor@tana.org*




## Sam's Club Locations

**ARKANSAS**
3500 SE CLUB BLVD, BENTONVILLE, AR 72712

**CALIFORNIA**
1225 CONCORD AVE, CONCORD, CA 94520
3360 EL CAMINO AVE, SACRAMENTO, CA 95821
2601 SKYPARK DR, TORRANCE, CA 90505

**COLORADO**
7805 E 35TH AVE, DENVER, CO 80238
6201 S AURORA PKWY, AURORA, CO 80016

**GEORGIA**
1940 MOUNTAIN INDUSTRIAL BLVD, TUCKER, GA, 30084
3450 STEVE REYNOLDS BLVD, DULUTH, GA 30096
10600 DAVIS DR, ALPHARETTA, GA 30009

**ILLINOIS**
2450 MAIN ST, EVANSTON, IL 60202
101 W OAKTON ST, DES PLAINES, IL, 60018

**MARYLAND**
3535 RUSSETT GRN, LAUREL, MD 20724
610 N FREDERICK AVE, GAITHERSBURG, MD 20877

**MINNESOTA**
3745 LOUISIANA AVE S, MINNEAPOLIS, MN 55426

**NEW JERSEY**
883 US ROUTE 1, EDISON, NJ 08817

**NORTH CAROLINA**
8909 JW CLAY BLVD, CHARLOTTE, NC 28262
3001 CALVARY DR, RALEIGH, NC 27604

**PENNSLYVANIA**
3621 WILLIAM PENN HWY, MONROEVILLE, PA, 15146

**OHIO**
5870 SAWMILL RD, DUBLIN, OH 43017
1755 HILLIARD ROME RD, HILLIARD, OH 43026

**TENNESSEE**
7475 WINCHESTER RD, MEMPHIS, TN 38125

**TEXAS**
10488 KATY FWY , HOUSTON, TX 77043
351 HIGHWAY # 6, SUGAR LAND, TX 77478
13600 EAST FWY, HOUSTON, TX 77015

**VIRGINIA**
45425 DULLES CROSSING PLZ, STERLING, VA 20166
14050 WORTH AVE, WOODBRIDGE, VA 22192

**WASHINGTON**
1101 SUPERMALL WAY SW1275, AUBURN, WA 98001

**WISCONSIN**
3900 DEERFIELD DR, JANESVILLE, WI 53546
2470 W MASON ST, GREEN BAY, WI 54303
7050 WATTS RD, MADISON, WI 53719

*Also available at your local ethnic stores

## 'గీతా(నా)ంజలి' గీత రచన పోటీ

ఒకప్పుడు తెలుగుజాతి గురించిన ప్రభోద గీత రచనలో పోటీలు నిర్వహిస్తే 'చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా...', 'పాడరా ఓ తెలుగువాడా?' లాంటి జనరంజకమైన పాటలు వెలువడ్డాయి. అదే స్ఫూర్తితో డాలసులో గత సంవత్సరం మే నెలలో జరిగిన 19వ తానా మహాసభల సందర్భంగా తానా, ఆంధ్రజ్యోతి కలిసి, 'తెలుగుభాష' అనే అంశంపై గీతరచన పోటీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నుండి అమెరికా వరకు వందలాదిమంది కవులు, గేయ రచయితలు ఈ పోటీలలో పాల్గొన్నారు. కన్నెగంటి చంద్రగారు, అఫ్సర్‌గారు, వడ్డేపల్లి కృష్ణగారు ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

చక్కని చిక్కని కవిత్వం, క్రొత్తదనం, శిల్పం, గాన సౌలభ్యం కొలమానాలుగా జరిగిన పోటీలో అందరు న్యాయనిర్ణేతలను మెప్పించి భైరవభట్ల కామేశ్వరరావు రచించిన 'తెలుగంటే ఎందుకో తీయని పులకింత' పాట ప్రథమ బహుమతి రూ. 10116ని గెలుచుకుంది. దండెబోయిన పార్వతీదేవి గారి 'అందమైన నా తెలుగు' పాట రెండవ బహుమతి రూ. 5116, జెజ్జాల కృష్ణమోహనరావుగారి 'తెలుగులో పాడుతా తీయగా' పాట మూడవ బహుమతి రూ. 3116 గెల్చుకున్నాయి. ఇవిగాక అత్యుత్తమ రచనలుగా మొదటి పన్నెండు స్థానాల్లో ఉండవల్లి సూర్యచంద్రరావు, వీరెల్లి రవి, కేయస్సెమ్ ఫణీంద్ర, గరిమెళ్ళ నారాయణ, తుమ్మూరి రామ్మోహన్‌రావు, పురిమళ్ళ సునంద, టీవీ రామదాస్, ప్రజాగాయకుడు వంగపండు, రెడ్డి రామకృష్ణగారి పాటలు ఎంపిక కాబడ్డాయి.

ఈ మంచి పాటలు పదికాలాల పాటు తెలుగువారిని అలరిస్తాయని తానా అధ్యక్షులు తోటకూర ప్రసాద్, 19వ తానా మహాసభల సాహిత్యవేదిక సమన్వయకర్త మద్దుకూరి విజయ చంద్రహాస్ ఆశిస్తూ పోటీలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలుగంటే ఎందుకో తీయని పులకింత

### భైరవభట్ల కామేశ్వరరావు

తెలుగంటే ఎందుకో తీయని పులకింత
తెలుగుమాట వింటే ఉప్పొంగిపోవు మనసంతా

నరనరాల ఉరకలెత్తు తరతరాల తెలుగుదనం
అణువణువున బుట్టు వేయి వసంతాల చిగురింత

అమరవాణి నందనవన పారిజాత పరిమళము
తేనెలూరు జానుతెనుగు సిరిమల్లెల కమ్మతావి
పారసీక జబానులో గులాబీల ఖుష్బూలు
ముచ్చటగా, ముప్పేటగ, మురిపించే రంగరింత

ప్రవాసాన ఒంటరిగా నివాసముండేటప్పుడు
హఠాత్తుగా ఒక్కసారి అమ్మ గుర్తుకొచ్చినపుడు
త్యాగరాజుకీర్తనో, అన్నమయ్య పదమో,
కరుణశ్రీ పద్యమో, ఘంటసాల గళమో,
గాలిలోన తేలివచ్చి కమ్మగ చెవి సోకగానె
గుబులంతా తీరి కలుగు కొండంత నిశ్చింత

నన్ను నన్నుగా నిలిపే నాన్నభాష తెలుగు
నిన్ను నన్ను కలిపే మన అమ్మభాష తెలుగు
ప్రపంచాన్ని చుట్టిన సంపన్న భాష తెలుగు
శ్రమజీవుల కండరాల శక్తి భాష తెలుగు
పలుకే బంగారమైన పాతభాష తెలుగు
కులుకే సింగారమైన కొత్త భాష తెలుగు
నిరంతరం ప్రవహించే జీవభాష తెలుగు,
సజీవభాష తెలుగు
తెలుగంటే అందుకే తీయని పులకింత
తెలుగుమాట వింటే ఉప్పొంగిపోవు మనసంతా

***భైరవభట్ల కామేశ్వరరావుగారు చెన్నై వాస్తవ్యులు. వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ సంస్థలో పనిచేస్తున్నా, ప్రవృత్తి రీత్యా తెలుగు భాషా, సాహిత్యాల మీద ఎంతో ఆసక్తి. ఈమాట, సుజనరంజని మొదలైన అంతర్జాల పత్రికలలో తెలుగు పద్యసాహిత్యం గూర్చి వ్యాసాలు వ్రాస్తుంటారు. పద్యమంటే మక్కువతో తెలుగుపద్యం అనే బ్లాగు నిర్వహించారు.***

# మా జ్ఞాపకాలలో చేరా...

మద్దిపాటి కృష్ణారావు





ఏదైనా దూరమైతేనేగానీ దాని విలువ తెలిసింది అంటారు. భాష మీద ఉన్న మమకారం కూడా తెలుగు నేల వదలిన తర్వాతే ఎక్కువైందనుకుంటాను. ఆ మక్కువతోనే, అప్పటికి సుమారు 20 సంవత్సరాలుగా తెలుగునేలకు దూరంగా ఉంటున్న నాకు 1998 డిసెంబరులో జరిగిన మొదటి డిట్రాయిట్ తెలుగు లిటరరీ క్లబ్ (అప్పటికా పేరు లేదు) సమావేశానికని ఏన్ ఆర్బన్ గ్రంథాలయానికి వెళ్లాను. తర్వాత రెండు, మూడు నెలల కొకసారి జరుగుతున్న ఈ సమావేశాల్లో మూడవ సమావేశానికి శంకగిరి నారాయణస్వామి తల పండిన ఒక పెద్దాయన్ను తీసుకొచ్చి అందరికీ పరిచయం చేశారు.





అప్పటి పరిచయ వివరాలంతగా గుర్తులేవు కానీ ఆయన ఒక తెలుగు ప్రొఫెసరని మాత్రం గుర్తుంది. ఆ సమావేశంలో చర్చాంశం తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంకలనం. అందరం ఎవరికి నచ్చిన కవితల్ని వాళ్లు చదువుతూ వ్యాఖ్యానాలు చేస్తున్నాం. పెద్దాయన వింటున్నారు కానీ మాట్లాడింది తక్కువ. ఇంతలో నేను ఒక కవితలోని సంస్కృత పదాల వాడకాన్ని సూచిస్తూ తిలక్ అనవసరంగా సంస్కృత పదాలు వాడతాడని ఆరుద్ర విమర్శించాడన్నాను. దానికాయన ఆరుద్ర అలా ఎప్పుడూ అనలేదని అన్నా, నేను 'ఉండవలసిన జ్ఞానం లేని ఉద్దండ పండితుడి'లా ఆ విమర్శ చదివానని దబాయించాను. (ఆరుద్ర విమర్శేగానీ తిలక్ గురించి కాదు! ఆ విషయం చాలా తర్వాత గుర్తొచ్చింది.) నా అజ్ఞానాన్ని ఉతికి ఆరేయడానికి ఇష్టపడని ఆయన, 'అవునేమోలే,' అన్నట్టు ఊరుకున్నారు. ఆ తర్వాత ఆయన్ను మళ్లీ రెండు నెలల తర్వాత కలవడం సిన్సినాటీలో జరిగిన తానా సమావేశాల్లోనే. కానీ ఆలోగానే తెలిసింది, ఆయన ప్రసిద్ధ తెలుగు భాషా శాస్త్రవేత్తని, 'చేరాతలు' శీర్షికలో విజ్ఞానదాయకమైన అనేక విమర్శనా వ్యాసాలు వ్రాశారని, ఆయన పేరు చేకూరి రామారావు అనీ, నా చేష్టలు హనుమంతుడి ముందు కుప్పిగంతుల్లాంటివన్నీ! నా తప్పు ఒప్పేసుకుని గుంజీలు తీద్దామనుకుంటే, చేరాగారు ఇలాంటి అనవసరమైన విషయాలకు బుర్రలో చోటివ్వరని తెలిసిపోయింది.

చేరాగారు మా లిటరరీ క్లబ్ ప్రారంభదశలోనే పరిచయం కావడం విశేషం. వారి పిల్లల కుటుంబాలతో గడిపేందుకు 1999 ఏప్రిల్‌లో చేరాగారు అమెరికాలో వచ్చారని నారాయణస్వామి గారికి తెలిసింది. నారాయణస్వామిగారు ఫోన్‌చేసి, 'డిట్రాయిట్‌కు 50-60 మైళ్ల దూరంలో ఎక్కడ ఉన్నా నేను మిమ్మల్ని కలుస్తాను,' అంటే, కేవలం పదిమైళ్ల దూరంలో ఉన్న కేంటన్‌లోనే ఉన్నారని తెలిసింది. అప్పట్నుంచి చేరాగారిని ఆగస్టులో తిరిగి ఇండియా వెళ్లేవరకూ మా ప్రతీ సమావేశానికి నారాయణస్వామిగారు తీసుకొచ్చేవారు. అలా చేరాగారు మాకు పరిచయమై దగ్గరయ్యారు. (నిజానికి నాకు చేరాగారి పేరు అంతకుముందు తెలియదు. తెలిసిన తర్వాత ఎవరి దగ్గర ఆయన పేరు ప్రస్తావించినా, చేరాతలు గురించి మాట్లాడేవారే. ఎక్కువగా 1980ల్లో ఆంధ్రజ్యోతి ఆదివారం సంచికల్లో వచ్చిన చేరాతలు, 1975లోనే తెలుగునేల దాటిన నాకు తెలిసే అవకాశం తక్కువ.)

అప్పట్లో యధాలాపంగా కలుస్తున్న మాకు 2001లో 'డిట్రాయిట్ తెలుగు సాహితీ సమితి' అని పేరు పెట్టింది చేరాగారే. ఆయన 1999లో నాలుగు నెలల పాటు మా ప్రతీ సమావేశంలోను

పాల్గొని డిట్రాయిట్ నుండి తిరిగి వేళ్లే ముందు ఆయనకు మా జ్ఞాపకార్థం ఏమైనా ఇవ్వదలిచాం. కొంత డబ్బు పోగేసి, దీనితో పుస్తకరూపంలో రాని చేరాతల్ని ప్రచురించమని కోరాం. 2001లో 'కవిత్వానుభవం' పేరుతో ప్రచురించిన చేరాతల సంకలనం పీఠికలో అప్పటివరకూ పేరు లేని మా గుంపుకు 'డిట్రాయిట్ తెలుగు సాహితీ సమితి' అని నామకరణం చేసేశారు. ఆ తర్వాతే మేము ఒక సంస్థగా ఏర్పడింది కూడా. కేవలం నామకరణం మాత్రమే కాదు, చదివిన సాహిత్యం పై చర్చించాల్సిన విధానాన్ని కూడా పాఠం చెప్పినట్టు చెప్పకుండా మాకు నేర్పించారు కూడా.

తర్వాత మళ్లీ 2003లో శాన్‌జోస్‌లో జరిగిన తానా సభల్లో పాల్గొనడానికి వచ్చినప్పుడు తానా వారి మొదటి గిడుగు రామమూర్తి పంతులు పురస్కారాన్ని 2003లో అందుకున్నారు. అప్పుడు కూడా డిట్రాయిట్‌లో కొంతకాలం ఉన్నారు. ఇక్కడ ఉన్నన్నాళ్లు ఇంచుమించు ప్రతి వారాంతం చేరాగారితో సాహిత్య విందులే! ఒకరోజు ఓల్గా, గరికపాటి నరసింహారావు, చేరాగార్లతో ఉపన్యాస కార్యక్రమం ఏర్పాటుచేశాం. కార్యక్రమానికి ముందుగా నన్ను హెచ్చరించారు, మిగిలిన ఇద్దరి ఉపన్యాసాలు వినగలరు గానీ, తను మాట్లాడేది ఎవరూ వినరని, తనకు చాలా తక్కువ సమయం కేటాయించమని. అదేమిటంటే, 'మీరు, సీతారామయ్యగారు సైంటిస్టులు కాబట్టి సిద్ధాంతాల మీద మీకున్న మోజు కొద్దీ నన్ను మాట్లాడమంటున్నారు కానీ ఆ మోజులేని వాళ్లకి భాషాశాస్త్రం మీద ఉపన్యాసం బోరు కొడుతుంది,' అని. కాదు కూడదని వాదించగా, తన ఉపన్యాసం చివర ఏర్పాటు చెయ్యమన్నారు, ముందు ఉపన్యాసం ఎవరికీ విసుగు కలిగించకూడదంటూ! చివరిగా అయినా ఆయన ఉపన్యాసం అందరూ ఎంతో ఆసక్తిగా విన్నారన్నది వేరే విషయం. నా ఉపన్యాసం ముందుండాలంటూ పట్టుదల చూపిన శాస్త్రవేత్తల్ని చూశానుగానీ, శ్రోతల్ని, కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని చేసిన చేరాగారి సూచనలు ఆయన సంస్కారానికి నిదర్శనాలు!

డిట్రాయిట్ తానా సభల (2005) సందర్భంగా చివరిసారిగా చేరా అమెరికా వచ్చారు. ఈ సందర్భంగా చేరాగారి సంపాకత్వంలో (నడుపల్లి శ్రీరామరాజుగారు సహ సంపాదకులుగా) 1986లో మొదటిసారిగా ప్రచురించిన 'మరోసారి గిడుగు రామమూర్తి వ్యాసాలు, లేఖలు' విస్తృత ప్రచురణగా మళ్లీ ప్రచురించే అవకాశం మా క్లబ్‌కు దక్కింది. అప్పుడే ఆయన చేత తెలుగు వచన వ్యాకరణం మీద పుస్తకం వ్రాయించాలని కొందరు మిత్రులు ప్రతిపాదించారు. నిజానికి ఆ పుస్తకం ఆలోచన ఆయనకు ఎప్పట్నుంచో ఉన్నదే. ఇండియా వెళ్లగానే ఆ పనిమీదే ఉంటానన్నారు కూడా. ఆ తర్వాత మళ్లీ 2007లో హైదరాబాదులో ఆయన స్వగృహంలో కలిశాను. తెలుగు వచన వ్యాకరణం పుస్తకం వ్రాయాలన్న ఆయన సంకల్పం మాటల్లోకొచ్చింది. కానీ అప్పటికి ఆయన చూపు బాగా మందగించడంతో వెనకాడుతున్నారు. వ్రాయసగాళ్లను ఏర్పాటు చేస్తామంటే సరేనన్నారు కానీ, ఎక్కువగా చదివే అలవాటున్న ఆయనను చూపు మందగింపు బాగా కృంగదీస్తున్నట్లనిపించింది. లిటరరీ క్లబ్ పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 2008లో రెండురోజుల పాటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేద్దామనుకుంటున్నాం రమ్మంటే, చాలా ఉత్సాహపడ్డారు గానీ, ఇహ ప్రయాణం చేసే ఓపిక లేదన్నారు. ఆయనే చేయగలగినవి, చేయాల్సినవీ ఎన్నో చేయకుండానే, జ్ఞాపకాల ముద్రలను మాత్రం శాశ్వతం చేసి విశ్రమించారు. చేరాగారి సలహాలు, జ్ఞాపకాలు ఆయన నామకరణం చేసిన డిట్రాయిట్ తెలుగు సాహితీ సమితిని ప్రభావితం చేస్తూనే ఉంటాయి



# ఎందుకు గుర్తొస్తుంది ?

వంశీ మాగంటి

పారే నీళ్ళ చప్పుడు వినగానే ప్రతిసారీ ఆరో నంబరు కాలువే ఎందుకు గుర్తుకొస్తుంది?

వాషింగు మెషీనులోంచి బట్టలు తీసి డ్రయ్యరులో వేస్తున్నప్పుడల్లా, చాకలి రాని రోజు ఇంటిల్లిపాదీ వదిలేసిన బట్టలు భుజానేసుకుని, ఆ కాలువకు బయలుదేరే అమ్మమ్మ ఎందుకు గుర్తుకొస్తుంది?

డ్రయ్యర్లోంచి బట్టలు బయటకు తీసి మడత పెడుతుంటే ఆరో నంబరు కాలవలో బట్టలుతికే చాకలమ్మాయి ఎందుకు గుర్తుకొస్తుంది?

ఎప్పుడన్నా సింకులో మిగిలిపోయిన గిన్నెలు తోముతుంటే పొద్దున్నే ఆరింటికొచ్చి కళ్ళాపి చల్లి, బావి పక్కనే ఉన్న తొట్టిలోకి నీళ్ళు తోడుకుని కాకుల్ని అదిలిస్తూ గిన్నెలు తోమేసి కమలమ్మగారూ వత్తానండే అని గిన్నెలో పప్పు, అన్నం, కూర తీసుకునిపోయే కిష్టమ్మ, కిష్టమ్మ కూతురు ఎందుకు గ్యాపకం వస్తారు?

కొద్దిగా పుల్లపెరుగు కంచంలో పడటం ఆలస్యం, భుజానికి ఎడమవైపు పైటేసుకుని తిరిగే ముక్కు పుడకల గొల్ల ఎందుకు గుర్తుకొస్తుంది?

పావురాల చప్పుడు వినపడటం ఆలస్యం, ఉన్న చిన్న కొంపలోనే బోల్డన్ని పావురాళ్ళని పెంచుకున్న గుడ్డిసత్తెం తాత ఎందుకు గుర్తుకొస్తాడు?

బటర్ చూడగానే గాలీ వాన వచ్చినప్పుడు అరుగుల మీదకెక్కి గంతులేస్తుంటే కళ్ళల్లో పడి రెప్పల కంటుకుపోయిన ఇసక బయటికి రాటానికి, కళ్ళల్లో అమ్మమ్మ పెట్టిన చిన్న వెన్నముద్ద ఎందుకు గ్యాపకం వస్తుంది?

చిన్న వంకాయలు చూడగానే అమ్మ చేసే గుత్తొంకాయ్ కూర కళ్ళ ముందు ఎందుకు నిలబడుతుంది?

మజ్జిగ పులుసు చూడటం ఆలస్యం, మాగాయి కలిపి అందులో గుంట చేసి మజ్జిగ పులుసు పోసుకుని ఎంతో ఇష్టంగా తినే నాన్న ఎందుకు గుర్తుకొస్తారు?

చిలకల అరుపు ఎక్కడ వినపడ్డా గుడి మండపం పక్కనే ఉన్న గాడిబావి, దాని పక్కనే ఉన్న కోనేరు,

కోనేరు పక్కనున్న చెట్ల మీంచి ఎగురుకుంటూ గుడి గోపురం మీద ఆవాసం ఏర్పరుచుకున్న చిలకల గుంపు ఎందుకు గుర్తుకొస్తుంది?

గుళ్ళో ఎవరు భజన ఎత్తుకున్నా శివాలయం, సాయంత్రానికి గుడ్డి వెలుతురులోనే దీపపు కాంతిలో మెరిసిపోతూ కనపడే శివలింగం, శివాలయం పూజారి శివయ్య, ఆయన ముక్కోపం, చిడతలు, చిన్న మద్దెలతో రాగాలందుకునే ముసలాళ్ళ గుంపు ఎందుకు కళ్ళ ముందు మెదుల్తాయ్?

స్తోత్రం ఏది వినపడ్డా, గిలకల్లేని బావి చప్టా, తల బావి ఒరలకానించి చప్టా మీద పడుకుని సాయంకాలం శొంఠిపట్టు వేసుకుని, అమృతాంజనం బాటిలు పక్కన పడేసుకుని కొద్దిగా సేద తీరే తాతయ్య కాళ్ళు వత్తటం, అంత నొప్పిలోనూ ఆయన పిల్లల్నందరిని చుట్టూ కూర్చోపెట్టుకోని నేర్పించిన శ్రుతులు, స్తోత్రాలు ఎందుకు గుర్తుకొస్తై?

రోజువారీ- అవును రోజువారీ- ఇలా ఒకటి కాదు, రెండు కాదు, మూడు కాదు, నాలుగు కాదు,



వందల కొద్దీ వస్తువులు, వాసనలు, సంఘటనలు, మనుషులు, వ్యక్తిత్వాలు గుర్తులున్నై. భూమ్యాకర్షణ శక్తిలా ఇంత బలమైన శక్తి ఆ జ్ఞాపకాలకు ఉండబట్టి కాదూ మనం మనుషులుగా బతకగలుగుతున్నదీ? ఇప్పటి తరానికి, ఊహ తెల్సిన పిల్లలకు- అయితే మా అమ్మా నాన్నలు, వాళ్ళ అమ్మానాన్నలు అలాక్కూడా, ఇలాక్కూడా బతికేవారన్నమాట అన్న కొద్దిపాటి ఆశ్చర్యం కలగటం చూసి నయాపైసంతగా గుండె దిటవు చేసుకున్నా. ఇలాటివే మీ జ్ఞాపకాల బావిలో కూడా వుండవచ్చు. బొక్కెన తెచ్చి తోడుకోండి. ఆ జలను పంచుకోండి. ఆనందం పెంచుకోండి.

*పేరు మాగంటి వంశీమోహన్. ఊరు మచిలీపట్నం. నివాసం కాలిఫోర్నియా రాజధాని శాక్రమెంటో. పాత సాహిత్యమన్నా, పద్యమన్నా, శాస్త్రీయ సంగీతమన్నా, ఆకాశవాణి కార్యక్రమాలన్నా విపరీతమైన అభిమానం. వర్తమాన సాహిత్యంతో పరిచయం తక్కువ. చిన్నప్పుడు చదివిన రచయితలంటేనే మక్కువ. మన సంస్కృతి, సంప్రదాయం, సాహిత్యం మీద ఉన్న అభిమానం www.maganti.org అన్న తెలుగు వెబ్‌సైటుకు పునాది వేయించింది. అప్పడప్పుడు ఊసుపోక వ్రాసినవి ఆంధ్రజ్యోతిలోనూ, ఈనాడులోను, కొన్ని అంతర్జాల పత్రికల్లోనూ ప్రచురితం.*


*తానా చేపడుతున్న వివిధ సమాజ సేవా కార్యక్రమాలలో మీరూ భాగస్వాములు కండి. తానా జీవితసభ్యులుగా చేరండి. వివరాలకు*
***http://www.tana.org/membership/how-to-become-a-member-***

## ఈ పత్రిక మీది

*ఏదైనా ఫీచర్ నచ్చిందా? ఇంకో కథనమేదైనా నచ్చలేదా? మాకు తెలియచెయ్యండి. ఒక్క ఈ-మెయిల్ చాలు.*
***editor@tana.org***

# మహామనీషి

## విశ్వనాథ సత్యనారాయణ



కాశీ విశ్వవిద్యాలయం పార్లమెంటు హాలు కిటకిటలాడు తున్నది. హాలు వసారా చుట్టూ కూడా జనం గజిబిజిగా ఇరుక్కుని ఉన్నారు. వేదిక ముందు వరుసలో విశ్వవిద్యాలయోపాధ్యక్షులు ఆచార్య నరేంద్రదేవ్, విశ్వవిద్యాలయాచార్యులు, ప్రముఖులు ఆసీనులయి ఉన్నారు. వేదిక నుంచి,

గోదావరీ పావనోదార వాఃపూర
మఖిల భారతము మాదన్ననాడు,
తుంగభద్రా సముత్తుంగ రావముతోడ
కవుల గానము శ్రుతిగలయునాడు

**రచన: తిరుమల రామచంద్ర**
**ఫోటోలు: నీలంరాజు మురళీధర్**



అని మేఘ గంభీర నిర్ఘోషం వినబడగానే కల కలం చప్పున చల్లారింది. అందరూ చెవులు దోర పెట్టుకుని వినసాగారు. శ్రోతలలో తెనుగు తెలియని హిందీ, బెంగాలీ వారే పెక్కుమంది. వారిని ఏదో రసధుని ముంచెత్తింది. వేదిక నుంచి మరికొంత సేటికి–

పరసుఖదశౌ పరీపా
క రామణీయక యెరుంగు కచసాన్నిధ్యా
త్త రమణ ప్రథమ స్పర్శ
ప్రరూఢి మెడ వొలిచె సూత్రబంధన వేళన్

అని వివాహ ఘట్టమూ, ఆఖరున–

అమరీ కైశిక పారిజాత కుసుమో
హాస్వాదు నీ బాలకాం
డము నీ భక్తుడు శోభనాద్రి దగు సం
తానంబు జన్మాద్యపా
యము తప్పించుత!...

అనే మంగళ పద్యం వినిపించాయి.

పది నిమిషాలపాటు కరతాళధ్వనుల కోలాహలం ఆగలేదు. తర్వాత ఆచార్య నరేంద్రదేవ్ లేచి వేదిక అధిరోహించి, పద్యాలు చదివినవారిని గాఢాలింగనం చేసుకొని, "ఈ గమకం, సంస్కృత వృత్తాల గతి, శయ్య దేశంలోనే అపూర్వం. సంస్కృతాంధ్రాలు ఇంత సహజీవనం చేస్తాయని మాకు తెలియదు. ఇలాటి కవి దేశంలో ఉన్నారని కూడా మేము ఎరుగం. హిందీలో 'రీతి సంప్రదాయ'మనే విశిష్ట విధానానికి ప్రవర్తకులు తెలుగువారు. ఈ కవి రచనారీతి భారతదేశంలోనే విశిష్టమయింది. దీనిని ఆంధ్ర రీతి అని కాని, విశ్వనాథ రీతి అని కాని అందాము," అంటూ ఉండగా మరొకమారు సభాంగణం ప్రతిధ్వనితమైంది. ఆచార్య నరేంద్రదేవ్ ఆ కవికి దుశ్శాలువలు కప్పి, తులసీ రామాయణం, అవధి వ్యాకరణం, నిఘంటువు మొదలయినవి బహూకరించారు.

పరరాష్ట్రంలో సాటి తెనుగువానికి, తెనుగువాణికి గౌరవాన్ని ఆపాదించిన ఆ కవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు. విశ్వనాథవారు పట్టి సాధించని సాహిత్యప్రక్రియ అంటూ లేదు. మెట్టి చూడని సారస్వతమంటూ లేదు.

విశ్వనాథ వారు 1893 సెప్టెంబర్ 10న కృష్ణా జిల్లా నందమూరులో జన్మించారు. విద్యార్థి దశ అంతా బందరులోని హిందూ హైస్కూలు, నోబుల్ కాలేజీలలోను గడిపారు. ఆ దశలో హిందూ హైస్కూలు ఆవరణలోని కానుగ చెట్టెక్కి కూర్చుని, ముచ్చట ముడి సర్దుకుంటూ 'శృంగార వీధి' అని పద్యాలు చెప్పారు. గురువు శ్రీ విమలానంద భారతి (శ్రీ కె.టి. రామారావు) వారితో కలిసి, సంస్కృత, రామాయణ భారతాలు పిండి చేశారు. పాణినీయం పుక్కిటబట్టారు. ఈ నిరంతర పరిశ్రమవల్ల కాబోలు బి.ఎ. పలుమారు తప్పారు. తర్వాత ఎం.ఎ. కూడా పాసయారు.



వారు జీవిక కోసం నేషనల్, హిందూ, ఎ.సి. కాలేజీలలో కొంతకాలం, విజయవాడ ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఇరవై ఏళ్లు ఆంధ్ర భాషాచార్యులుగా ఉన్నా, కరీంనగర్ కళాశాల ప్రిన్సిపాలుగాను, సాహిత్య అకాడెమి ఉపాధ్యక్షులుగా ఉన్నా, శాసన మండలి సభ్యులుగా ఉన్నా ప్రధాన వ్యాసంగం రచన. లేడికి లేచిందే వేళ అన్నట్లుగా వారు వెళ్లిందే కాలేజీ వేళగా గడిచాయి ఉద్యోగాలన్నీ.

వారి తొలి కవిత గిరికుమారుని ప్రణయ గీతాలు 1920 ప్రాంతంలో 'సాహితి'లో అచ్చయ్యింది. మొదటి నవల అంతరాత్మ జాతీయోద్యమ నాటి నేపథ్యం. దాదాపు 20 నవలలు రాశారు.

విశ్వనాథ రచనా విధానం విచిత్రాతి విచిత్రం. కూర్చునే బల్ల అవీ ఏమీలేవు. పద్యాలయితే వందకు పైగా తలలోనే వ్రాసుకొని తర్వాత స్వయంగా కాయితం పై పెడతారు. వచనమయితే, వారు చెబుతుంటే ఇతరులు వ్రాసుకోవలసిందే. వేయి పడగలు మొదట్లో స్వయంగా వ్రాయడం ప్రారంభించగా మూడు ప్రకరణలు మూడు నెలలు పట్టిందట. ఇది సరికాదని చెప్పడం ప్రారంభించి వేయి పుటలు 29 రోజుల్లో చెప్పారట.

విశ్వనాథ వారు మంచి భోక్త. స్టంట్ సినిమాలన్నా, ఇంగ్లీషు సినిమాలన్నా వారికి ప్రీతి మెండు.

లక్షన్నర పుటలకు పైగా వ్రాసిన విశ్వనాథవారు ఏ సిద్ధాంతం చెప్పినా, ఏమి వ్రాసినా వారి రచనలకున్న ప్రాచుర్యం ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, భారతదేశంలోనే మరే కవి రచనలకూ లేదు. వేయి పడగల పాపరేడూ, చెలియలికట్ట లేని పసిఫిక్ పాథోనిధీ, మూడడుగులతో నేల కొలిచిన త్రివిక్రముడూ ఒక్క రూపంలో తెనుగు సాహిత్యంలో అవతరించినట్టు పొడగట్టుతారు విశ్వనాథవారు.

*విశ్వనాథవారి జయంతి సెప్టెంబర్ 10*
*అ.జో.-వి.భో. ప్రచురణలు సౌజన్యంతో*




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

AILA Member

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

WWW.JANETHALAW.COM

## విజయవిలాసం - చేమకూర వేంకటకవి

# కవి భక్తి - ప్రభు భక్తి

డా॥ అక్కిరాజు సుందరరామకృష్ణ





రాజుల్ని విపరీతంగా పొగిడిన వారున్నారు. మరీ విపరీతంగా తెగడినవారూ ఉన్నారు. ఆ విషయంలో గూడా మన తెలుగుకవులదే అగ్రస్థానం. ఒక కూచిమంచి తిమ్మకవి, ఒక ధూర్జటి, ఒక కవి చౌడప్ప ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది గుర్తుకు వస్తారు. అడిదం సూరకవి సంగతి వేరేగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పుడీ విషయం ప్రస్తావన ఎందుకు వచ్చిందంటే కొన్ని సందర్భాలలో నిజంగానే చేమకూర వేంకట కవిరాజు, మరీ భట్రాజు పొగడ్తలనే చేశాడనిపిస్తుంది. అలా చేయకపోతే ఆ రోజుల్లో ఉనికి లేదేమో అని కూడా మనం అనుకోవాలి మరి. ఆ రోజుల్లో ఏంటి? ఈరోజుల్లో కూడా అలాంటివారున్నారు. ఇంతకూ చేమకూర ఏమన్నాడంటే...

*శ్రీ రస భావముల్ వెలయజెప్పి ప్రబంధము లెన్నియేని మీ*
*పేరిట నంకితం బిడిన బిడ్డల నెందఱ పేరు బెట్టినన్*
*దీరు నె మీ ఋణం, బయిన తెచ్చితి కాన్క పరిగ్రహింపు మ*
*య్యా! రఘునాథ భూప రసికాగ్రణి! మామక కావ్య కన్యకన్!*

అయ్యా! ఎందరు బిడ్డలకు మీ పేరు పెట్టినా అది తక్కువే! అయినా ప్రభూ! నేను వ్రాసిన 'విజయవిలాస' ప్రబంధాన్ని మీకు అంకితం జేయ సంకల్పించాను. మీరు నాకు ఎంతో మేలు చేశారు, అంటున్నారు చేమకూర కవిగారు. అంతేగాదట, నన్ను ఎన్ని విధాలుగానో ఆదరించారు, తమరు చేసిన మేలుకు తగిన విధంగా ఋణం తీర్చుకోదలచాను, నన్ను కృతార్థుణ్ణి చేయండి. నా కవితాకన్యను స్వీకరించి ధన్యుణ్ణి చేయండి. మీవంటి ప్రభువులకు కవితాకన్యను అంకితం చేయడమే ఆనందం. దయతో అంగీకరించి అనుగ్రహించండి. నిజానికి 'కవయః నిరంకుశః' అన్న ఆర్యోక్తికి ఈ పై మాటలు అతుకుతాయా? మనకు సందేహం రాక తప్పదు. అంటే, కవులందరు కూడా ఒకే రకంగా, ఒకే మానసిక ప్రవృత్తితో ఉండరనే విషయం చాలా స్పష్టంగా తెలుస్తున్నది. 'పలికించెడి వాడు రామభద్రుడంట' అని ఒకడంటే,



'హర చూడా హరిణాంక వక్రత' నా కవిత్వంలో మీరు చూడవచ్చునీ, ఇన్ని మాటలెందుకు? నేను 'సత్కవి సార్వభౌముడన్' అని ఢంకా బజాయించిన వాళ్లనూ చూశాం! పోనీ విన్నాం! నీకు మర్యాదేంటిరా? నాకే వింజామరలు విసురు, అరేయ్... ఒరేయ్... అని కూడా సంబోధించడం కూడా చూశాం... హర విలాసంలో కొండవీటి కవి సార్వభౌములవారు, కృతి భర్త అవచి తిప్పయ్యశెట్టిగారితో మరీ దర్పంగా ఏమన్నాడో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. కాకపోతే అవచి తిప్పయ్యగారూ, శ్రీనాథుల వారూ అరేయ్, ఒరేయ్ అనుకునే బాల్యమిత్రులని మన సాహిత్యకారులు చెబుతారు. ఇంతకూ అవచి తిప్పయ్యను ఏమన్నాడంటే... 'ఖుసి మీరన్ సురధాణ నిండు కొలువై కూర్చున్నచో, నీ కరాభ్యసనంబున్ నుతియింపరా అవచి తిప్పా...' అన్నాడట. అన్నాడట యేముంది? అనే ఉంటాడు. శ్రీకృష్ణుణ్ణే, నీ పస యేంటో చేతనయితే 'తింత్రిణీ పల్లవ యుక్తమౌ ఉడుకు' బచ్చలి కూరతో జొన్నన్నం కలిపి తిను, తెలుస్తుందన్న మొనగాడు, అవచి తిప్పయ్యను 'రా' అనడంలో ఆశ్చర్యం యేముంది? ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే శ్రీనాథుడి కాలం పోయి చేమకూర కాలంకు వచ్చేటప్పటికి కవుల రచనలలో, మనస్తత్వాలలో, వర్ణనలలో, అన్నింటిలో మార్పు వచ్చిందని స్పష్టంగా తెలుస్తున్నది. ఇటువంటి విషయాలు పక్కకు పెడితే నిజంగా విజయవిలాసం లాంటి అద్భుతమైన ప్రతి పద్య చమత్కృతి తో కూడిన ఒక కావ్యం ఇంతవరకూ తెలుగు సాహిత్యంలో రాలేదని అందరూ ఏకగ్రీవంగా అంగీకరించిన విషయమే!



*ప్రతి పద్యము నందు చమ*
*త్కృతి గలుగం జెప్పనేర్తు; వెల్లెడ బెళుకౌ*
*కృతి వింటి మపారముగా*
*క్షితిలో నీ మార్గ మెవరికిని రాదు సుమీ!*

**(1-50)**

అన్నాడు కృతిభర్త.

నిజంగానే విజయవిలాసంలో ప్రతి పద్యంలో ఏదో ఒక గొప్ప చమత్కారం కనబడుతూనే ఉంటుంది.

అంతగా మరీ ప్రభుభక్తి పరాయణుడై, రఘునాథ నాయకుణ్ణి వేంకటకవి ప్రశంసిస్తే... ఆ ప్రభువు కూడా ఏదో పొంగిపోయి, చాలా గర్వంతో మత్తెక్కి కళ్లు నెత్తికెక్కి సమాధానం ఇవ్వలేదు. ఎంతో ఔచిత్యంతో, జాగరూకతతో సమాధానం ఇచ్చాడో చూడండి-



కలనయిన మిమ్ముఁగా కన్య గొలవనంటి
కృతు లొకరికేను మీకె యంకితము లంటి
పలికిన ప్రతిజ్ఞ చెల్లింప వలదే యిట్లు
వాఙ్నియమ రూఢి నీ యంత వాడికేడి!?

"కలలో కూడా మిమ్మల్ని దక్క వేరే రాజును కొలువనన్నావు. నీవు వ్రాసిన గ్రంథాలను నాకు తప్ప మరొక్కరికి అంకితం చేయనన్నావు. అలా ప్రతిజ్ఞ చేసిన నీవు, మాట నిలబెట్టుకున్నావు. నీకు నీవే సాటి. నీకు మరొకరు లేరు పోటి," -ఇలా ప్రభువు, కవిని స్తుతించాడు. అంటే పైకి, 'ఇచ్చుకుంటి వాయనం, పుచ్చుకుంటి వాయనం...' లాగా కనిపిస్తుంది. కానీ, వాస్తవానికి అదికాదు, అంతరార్థం ఏమిటంటే, ఆనాటి ప్రభువులు కూడా, ఎంతటి కవి భక్తిపరాయణులో తెలుస్తున్నది. అంతేకాదు, నిజానికి రఘునాథ రాయులు ఎంతటి మహాకవో, కవి పోషకుడో మనకు తెలిసిందే! నిజానికి కవి మాటలు, కృతిభర్త మాటలూ రెండూ కవి పలికినవే! కానీ, చెప్పే విధానంలో ఆ నేర్పు, కూర్పు తిక్కనగారి హరి హరనాథుని దగ్గర నుంచీ చూస్తూనే ఉన్నాం! మనుమసిద్ధిగారి మాటలు తిక్కన గారు ఎలా చిత్రించారో మనకు తెలియని విషయం కాదు. ఏదేమైనా చేమకూర (విజయవిలాసకర్త) రఘు నాథ నాయకుడూ (కృతిభర్త) ఇద్దరూ మహా కవులే!

రఘునాథ రాయల పట్ల వేంకటకవికి గల ప్రభు భక్తి గొప్పది. అలాగే ప్రభుని, కవి భక్తి అంతకన్నా గొప్పది. ఆ ప్రభువరేణ్యుడు చేమకూరను గురించి ఎంత గొప్పగా అన్నాడో చూడండి-

వాసించు కవిత చెప్పిన
వీసరవో వొకట, భక్తి విశ్వాసంబుల్
నీ సొమ్ములు, సామాన్యుడ
వే, సూర్య వరప్రసాది విజ్జగ మెఱుగన్!



ఈ పై పద్యాన్ని బట్టి వేంకటకవి ఎంతటి విశిష్ట మైన, ఉత్కృష్టమైన కవిత్వం చెప్పగల నేర్పు గలవారో తెలుస్తున్నది. ప్రభువుల పట్ల, దేవతల పట్ల, భక్తి విశ్వాసాలు అపారం అని కూడా తెలుస్తున్నది. సూర్య దేవుని ఆరాధించే పరమ భక్తాగ్రేసరుడని కూడా స్పష్ట మౌతున్నది. స్వయంగా మహాకవియైన రఘునాథుడే-

క్షేత్ర ధర్మమ్మె కద నీకు గలది మొదల
తమ్ములు సుతుల్ హితులు గూడ మమ్ము గొలిచి;
రిపుడు కృతియును చెప్పి మా కింపొనర్చి
నొకటగా, దిన్నటను ప్రయోజకుడ వీవు!

ఒకవిధంగానే కాదు, పెక్కు విధాలుగా నీవు ప్రయోజకుడివి, అలా అనిపించుకున్నాడు కృతిభర్తతో- వేంకటకవి.

అలాగే వేంకటకవిని, కృతిభర్త రఘునాథుడు ఘనంగా సత్కరించడం ఒక చిన్న తేటగీతిలో అద్భు తంగా చెప్పడం జరిగింది.

అని, సుధా మధురోక్తుల నాదరించి
మంజుల పదార్థ భూషణాంబర కదంబు
కరి తురంగాది వాహనోత్కరము లిచ్చి
న న్నసాధారణముగ మన్నన యొనర్ప!

మహా ప్రభువు రఘునాథ రాయులు, మధురమైన మాటలతో ఆదరించడమే గాక, మనోహరమైన వస్తువులు, బంగారు ఆభరణాలు, పట్టు పీతాంబరాలు, కొల్లలుగా ఇవ్వడమే కాకుండా, ఏనుగులు, గుర్రాలు, పల్లకీలు మొదలైన వాహన సమూహాలతో, అసాధారణమైన రీతిలో తనను సత్కరించినట్లు చేమకూర కవి తెలిపి, ఆ మహాప్రభుని ఔదార్యాన్ని కళ్లకు కట్టినట్లు వర్ణించాడు.

*అభినవ భోజరాజ బిరుదాంకుడు శ్రీ రఘునాథ శౌరి నన్*
*శుభమతి నేలినందులకు, సూడిద చేసితి నౌర! మిక్కిలిన్*
*సభల గణింప మన్నన లొనర్ప ప్రబంధము నింత యుత్తమ*
*ప్రభునకు నంకితం బొనరుపం గలి గెంగద యంచు వేడుకన్!*

"అభినవ భోజరాజన్న బిరుదుతో పరిపాలించే ఆప్రభువుకు ఈ విజయ విలాసమనే ప్రబంధ రాజాన్ని అంకితం చేసినందుకు చాలా సంతోషిస్తున్నాను. సభలలో, ఇటువంటి ప్రభువు ఔదార్యాన్ని, వితరణ బుద్ధిని కొనియాడుతూ ప్రభు భక్తితో జీవించగలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను," అని ప్రభు భక్తిని చాటుకున్నాడు వేంకటకవి. అంతేగాదు, రఘునాథ నాయకుని వితరణ గుణాన్ని కూడా కొండంతలు చేసి వర్ణించాడు ఈ కావ్యకర్త- ఆ ప్రభువు గుణాలు అపూర్వమైనవట.



*ఆనతి యిచ్చెనా యది శిలాక్షర; మెవ్వని నేని మెచ్చెనా*
*వాని కృతార్థుజేయు, పగవాడయినన్ శరణంబు జొచ్చెనా*
*యా నరు నేర మెంచక తనంతటి వాని నొనర్చు; నిచ్చెనా*
*యేనుగుపాడి; యీడు గలదే రఘునాథ నృపాల మౌళికిన్!*

'ఏనుగు పాడి యిచ్చేంత క్షీరాది సమృద్ధి' ఇదొక చక్కని జాతీయం. రఘునాథ రాయలవారి నోటి నుండి ఏదయినా వెలువడ్డదంటే, అది శిలాక్షరమేనట. ఎవరూ దానిని జవ దాటడం ఎంత మాత్రం ఉండదట. ఆ ప్రభువు ఎవరినైనా మెచ్చాడంటే, వాడి అదృష్టం పండినట్లే అట. ఏది అడిగితే దానిని ఇచ్చి కృతార్థుణ్ణి చేస్తాడట. ఎంతటి శత్రువైనా శరణు అని వేడుకుంటే, అతని నేరాన్ని ప్రక్కకుబెట్టి ఆదరిస్తాడట. దానం చేశాడంటే, ఏ కొద్దిగానో గాక ఏనుగంత ఎత్తున ఇచ్చి సత్కరిస్తాడట. ఈ ఔదార్య లక్షణాలను, వితరణ గుణాలను కళ్లకు కట్టినట్లు చెప్పి తన ప్రభుభక్తిని చాటుకున్నాడు వేంకటకవి. వీటన్నిటినీ మించి రఘునాథ నాయకుడు విద్య మహత్తును తెలిసిన ప్రభువట. అటువంటి వాళ్లు లోకంలో చాలా తక్కువమంది ఉంటారని ప్రశంసిస్తున్నాడు వేంకటకవి-



ఎందును విద్య మేలెరుగ రెవ్వ; రెరింగిన కొంత మాత్రమే
యందును సాహితీ రస మహత్త్వ మెరుంగ; రెరింగిరేని, యా
యంద మెరుంగలే; రెరిగి నప్పటికిన్ విని మెచ్చి యీయ; రె
న్నందగు నచ్యుతేంద్ర రఘునాథ విభుండె ప్రవీణు డన్నిటన్!



విద్య వల్ల కలిగే మేలును ఎవ్వరూ గ్రహించలేరు. ఒకవేళ ఎవరికైనా దాని గొప్పతనం తెలిసినా కొంత మాత్రమేనట. ఒకవేళ విద్య మహత్తు తెలిసినా, సాహితీ రసతత్త్వాన్ని మాత్రం తెలుసుకోలేరు. ఒకవేళ దాన్ని తెలుసుకున్నా దాని అంద చందాలను, మహత్తును గ్రహించలేరు. ఒకవేళ గ్రహించగలిగినా, వారి శక్తిని తెలిసి కొని తగిన విధంగా ఆదరించి, గౌరవించలేరు. కాని రఘునాథ రాయల సంగతి అలా కాదట. ఆయన సంగతి వింటే అందరికీ ఆశ్చర్యం కలుగుతుందట. విద్యను, దాని తత్త్వాన్ని, సాహిత్యాన్ని, దాని మహిమను గ్రహించి, అందరినీ ఆదరించడంలో మేటి అచ్యుతేంద్ర రఘునాథ రాయలేనట. రసగ్రహణ పారీణుడూ, ప్రవీణుడూ అంటే నిజానికి ఆయన ఒక్కడే అన్నాడు చేమకూర కవి. అలాగే మరో పద్యంలో రఘునాథ భూపాలుని 'సర్వజ్ఞత్వాన్ని' చాలా గొప్పగా వివరించాడు ఈ కవి.

రాజున్ భోగియు సౌమ్యుడున్ కవియు, సర్వ జ్ఞుండు నీ డౌననన్
తేజః ప్రౌఢ వచో వివేక నయ భూతిశ్లాఘులన్ మించునా
రాజున్, భోగియు, సౌమ్యుడున్ కవియు, సర్వజ్ఞుండు నెభ్భంగులన్!
యోజింపన్ రఘునాథ భూరమణ వర్యుండే ధరా మండలిన్!



గొప్ప శ్లేషతో కూడినది ఈ పద్యం. రఘునాథుడు కాంతిలో కీర్తిలో చంద్రునితోనూ, మాటకారితనంలో శేషునితో, బుధుని తెలివితేటలలోనూ, శుక్రుని నీతిలోనూ, శివుని ఐశ్వర్యంలోనూ మించిన వాడని ఒక అర్థం- గొప్ప భోగముల ననుభవించేవాడని, మంచి నడవడి గలవాడనీ, పెక్కు గ్రంథాలను రచించినవాడనీ, సర్వజ్ఞుడనీ మరో అర్థం. అందుకే ప్రతి పద్యరచనా చమత్కృతి నా ప్రత్యేకత అని ఘంటాపథంగా నొక్కి వక్కాణించాడు ఈ కవి. ఆ రోజులలో కవులు నిజంగానే, ప్రభుల వలన రాణించారు. ప్రభువులు అంతకన్నా కవుల వలన రెట్టింపుగా రాణించారు. 'మణి నా వలయం, వలయేన మణిః' అన్న మాట అక్షరసత్యం. ❀

తానా జీవిత సభ్యులుగా చేరండి! తెలుగుభాష, సంస్కృతులకు చేరువగా ఉండండి!
ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి చేస్తున్న సేవలో భాగస్వాములు కండి!
తానా జీవిత సభ్యత్వానికి ఒక్కసారి 125 డాలర్లు కడితే చాలు!

# మా స్నేహం

రాధిక రిమ్మలపూడి

పంటపొలాల మధ్య పాటలా మా స్నేహం
ఎగుడుదిగుడు రహదారుల్లో
అలుపు లేకుండా సాగిన పయనం

పిల్లకాలువలో ప్రతిబింబాలు చూస్తూ
గట్టుమీది గడ్డిపూలు కోస్తూ
మైమరచిన క్షణాలు
అపార్థాలు, అలుకలతో
మూతి ముడుచుకున్న వైనాలు

బుజ్జగింపులు, లేఖలు, రాయబారాలు
వెనువెంటనే నవ్వులు, పువ్వులు...
గంటల తరబడి కబుర్లు

ఒక మనసు బాధపడితే
చెమ్మగిల్లే కన్నులెన్నో మరుక్షణంలో

ఒక పాదం తడబడితే
ఊతమిచ్చే చేతులెన్నో మా స్నేహంలో
పశ్చాత్తాపం
బాల్యంలోనే ఎప్పుడో ఎక్కడో
పారేసుకున్న మానవత్వాన్ని,
అప్పుడేఅక్కడే...
కావాలని వదిలేసుకున్న విలువలని
ఇన్నాళ్ళకి వెతుక్కుంటున్నాను

సముద్రంలా వ్యాపించిన
స్నేహితుల సమక్షంలో
ఒంటరినై ఉసూరుమంటూ,
ఊరి పొలిమేరలో ఆఖరి అడుగుకి
అప్పుచెప్పిన ఆత్మీయతలని
ఆశగా ఆహ్వానిస్తున్నాను

నన్ను నేను గుర్తు చేసుకోవడానికి
గతాన్ని తరచి చూసుకుంటున్నాను





**తోచిన భావాలకు తెలిసిన భాషలో మాటలల్లుకుని ఆనందించే పల్లెటూరు అమ్మాయి రాధిక రిమ్మలపూడి. పయనం ముందుకైనా అప్పుడప్పుడు వెనక్కి చూసుకోవడం నాకిష్టం అంటున్న రాధిక రిమ్మలపూడి ప్రస్తుతం వుంటుంది విస్కాన్సిన్‌లో.**

కథ



# కష్టడాలు

తోలేటి జగన్మోహనరావు

ప్రేమకథలన్నీ ఒకేలాగా ముగుస్తాయని నాదో థీరీ. ప్రేమ పెళ్ళికి దారితీస్తే పెళ్ళయ్యాకా ఏడుస్తారు. పెళ్ళి కాకపోతే దేవదాసులై ఏడుస్తారు. ఏడుపు మాత్రం తప్పదు. మొదటిదానికి నేనూ, రెండోదానికి మా గన్నూ ఉదాహరణ. నేను ఎందుకు, ఎలా ఏడుస్తున్నానో చెప్పను. ఎందుకంటే, ఇది నా కథ కాదు - గన్ కథ.

గన్ అసలు పేరు సి.యస్. గణేశ్. వాడి అమెరికన్ బాసులకి పలకడం కష్టవయ్యో, లేక ఫాస్ట్‌గన్ లాంటి మనవాడి ప్రతాపం చూసో, గన్ అని పిలవడం మొదలుపెట్టారు. చివరికి ఆ పేరే స్థిరపడిపోయింది.



గన్ చదువంతా ఢిల్లీలోనే. ఆ తర్వాత ఐ.ఐ.ఎమ్ అహ్మదాబాద్‌లో ఎం.బి.ఎ. పూర్తిచేశాక కేంపస్ సెలెక్షన్ ఏదో కంపెనీలో అయింది. కానీ, ఎందుకనో చేరలేదు. ఈలోగా ఎవరిపెళ్ళికో హైదరాబాద్ వెళ్ళాల్సి వచ్చింది. అక్కడ చూశాడు మాలతిని- లవ్ ఎట్ ఫస్ట్ సైట్. మాలతి కూడా గన్ అంటే ఇష్టపడింది. వాళ్ళ అసలూరు విశాఖపట్టణంట. నెల్లూరు దగ్గర ఎక్కడో సెటిల య్యారట. మాలతి మనసు తెలుసుకున్న వెంటనే మరి ఆలస్యం చెయ్యకుండా మావగారికి, అంటే మాలతి నాన్నగారికి ఎటాకిచ్చి, పెళ్ళి ప్రస్తావన తెచ్చాడు. ఆయనకీ గన్ నచ్చాడు.

"అంతా బాగానే ఉంది. నువ్వు ప్రయోజకుడివి అనిపించుకో. అప్పుడు అమ్మాయినిచ్చి పెళ్ళిచేస్తాను. ఎం.బి.ఏ.కే వుంది? ఈ రోజుల్లో ప్రతి వాడికీ ఏదో డిగ్రీ తోక ఉంటూనే ఉంది. నాకు ఏ డిగ్రీ లేదుకానీ, రెండు చేతులా సంపాదిస్తున్నాను. తోకలుకాదు, ప్రయోజకత్వం కావాలి" అన్నారాయన గన్‌తో.

ఆయన మాటలకి గన్ కొంచెం చిన్నబుచ్చు కున్నా, "ఓ.కె. నాకు ఓ ఏడాది గడువివ్వండి. నేనేవిటో మీకు తెలుస్తుంది. అంతవరకు మాలతికి పెళ్ళి చెయ్యొద్దు" అన్నాడు.

"చెయ్యను. ప్రయోజకుడివి అనిపించుకురా. కాళ్ళు కడిగి కన్యాదానం చేస్తా" అని వెన్నుతట్టి పంపిం చేశారాయన.

హైద్రాబాద్ నుంచి ఢిల్లీ వచ్చాక ఇదంతా హుషారుగా, మైకంలో ఉండి మాట్లాడుతున్నట్టు చెప్పాడు.

ఆ వెలిగిపోయే కళ్ళూ, శూన్యంలోకి ఆ చూపులూ, క్షణం ఆగకుండా ఆ అమ్మాయి గురించి కబుర్లు- ఈ జబ్బు లక్షణాలు నాకు బాగా తెలుసు.

నేను నిట్టూర్చి, "మావగారేం జేస్తారు" అనడి గాను.

"మావగారెవరు?"

"నీ ప్రేయసి తండ్రి"

"ఆయనేం జేస్తుంటే నాకెందుకు?"


"అమ్మాయి వెనకాల అత్తమామలు, మరదళ్ళు, బావమరుదులు- ఓ పెద్ద పటాలం ఉంటుంది. అమ్మాయి మెడలో తాళి కట్టగానే ఈ సైన్యం నీ నెత్తి నెక్కుతుంది. మా మావ నన్ను ఎలా వేపించుకు తింటున్నాడో చూశావు కదా," అన్నాను, 'ఇల్లరికం' వచ్చిన మా మావ గుర్తుకొచ్చి.

"అవునూ, ఇలా అంటున్నాని ఏవనుకోకు. మీ మావ తల్కటోరా గార్డెన్సులోనూ, బిర్లామందిర్ దగ్గరా, అందరి ముందు చెయ్యి చాస్తూ అలా తిరుగుతున్నా డేవిటి? నువ్వు సరిగా చూసుకోవడం లేదా? తప్పు కాదూ? నీకోసం ఓ అమ్మాయిని కని, పెంచి పెద్ద చేసి నాయన ఋణం ఏవిస్తే తీరుతుంది," అన్నాడు గన్ నన్ను మందలిస్తూ.

ఇరవైనాలుగుగంటలూ టీవీ ముందు కూర్చుని, కుడిచెయ్యి చాచి రిమోట్ కంట్రోల్‌తో ఛానల్సు మారుస్తూ, మారుస్తూ మా మావగారి చెయ్యి అలాగే బిగుసుకుపోయింది. గన్‌లాంటి వాళ్ళు ఆయన అడుక్కుంటున్నాడని అపార్థం చేసుకున్నారంటే చేసు కోరా? నాకు అయిదారు వేలు చమురు వదిలాకా ఆయన చెయ్యి సరి అయింది. ఈలోగా తన చెయ్యి నయమైతే నేను గుండు కొట్టించుకుంటానని మొక్కు కున్నాడట. ఇప్పుడు నేను ఏడు కొండలూ నడిచి ఎక్కి గుండు కొట్టించుకుని ఆయన ఋణం తీర్చుకోవాలి...

"మా మావ సంగతి గుర్తుచేసి నా మనసు పాడు చెయ్యకు. మీ మావేం జేస్తున్నాడో అడగలేదా."

"మీ నాన్నేం చేస్తాడు? ఎంత సంపాదిస్తాడు? ఎంత ఆస్తుంది?- ఇవన్నీ అడిగితే మాలతి ఏవను కుంటుంది ఆయనకి కాఫీ హోటలో, బట్టలకొట్టో ఏదో ఉంద నుకుంటా. ఆయన కోటీశ్వరు డైనా, కానీ లేని వాడైనా నాకు అక్కర్లేదు. మాలతి మంచి మనసు, ప్రేమించే హృదయం ఆ రెండూ చాలు..." అన్నాడు



మళ్ళీ మెరిసిపోయే కళ్ళతో.

ప్రేమలో పడ్డవాళ్ళు చాలా విచిత్రంగా ప్రవర్తిస్తారు. చిత్రమేవిటంటే, అలా విచిత్రంగా ప్రవర్తిస్తున్న సంగతి లోకమంతకీ తెలిసినా వాళ్ళకు తెలియదు. అంచేతే కాబోలు, అనుభవజ్ఞులు ప్రేమ గుడ్డిది అంటారు. గన్‌కి అమ్మాయి పేరు తప్ప కుటుంబం గురించి ఏవీ తెలియదు. తోటి బుద్ధి తక్కువ గాడిదగా వాడిని నేను అర్థం చేసుకోగలను. వాడికి అమ్మాయి పేరేనా తెలుసు. నాకు పెళ్ళయ్యేదాకా మా ఆవిడ అసలు పేరు తెలియదు.

"సుబ్బులు మొగుడే," అంది మా పెళ్ళిలో ఓ ముసలావిడ నన్ను చూపిస్తూ.

నేను అదిరిపడ్డాను.

"సుబ్బులు మొగుణ్ణీ కాను, సీతాలు మొగుణ్ణీ కాను - శ్రీలక్ష్మి మొగుణ్ణి."

"సుబ్బులంటే శ్రీలక్ష్మి అంటాడేవిటే?" ముసలావిడ డౌటొచ్చి మరో ముసలావిడని కన్నల్టు చేసింది.

"ఇద్దరు పెళ్ళాలు కాబోలు," అంది ఆవిడ- నవలలు రాస్తుందో, టీవీ సీరియల్స్ చూస్తుందో తెలియదు.

క్షణంలో ఈ వార్త చిలవలు పలవలుగా పెళ్ళి పందిరి కింద పాకింది.

"సుబ్బులు నీ పెళ్ళాం కాదా?" మామగారు ఉగ్ర నరసింహులై గర్జించారు.

"కాదు."

"అయితే, దీన్నేవంటావు?" మా ఆవిడని చూపిస్తూ అడిగారు.

"శ్రీలక్ష్మి అంటాను."


"వి.వి.యస్.లక్ష్మి - ఎస్.లక్ష్మి అంటే సుబ్బలక్ష్మి."

"ఎస్.లక్ష్మి అంటే శ్రీలక్ష్మి."

"కాదు, సుబ్బలక్ష్మి."

"కాదు, శ్రీలక్ష్మి."

"... సుబ్బలక్ష్మి."



"... శ్రీలక్ష్మి."

మా వాదనలు అలా కొనసాగుతుండగా "సుబ్బ లక్ష్మి పాతగా ఉందని మాడ్రన్‌గా శ్రీలక్ష్మి అని కాలేజీలో ఫ్రెండ్స్ పేరు పెట్టారు," అని సస్పెన్సు విడదీసింది వీర వెంకట సుబ్బలక్ష్మి ఉరఫ్ శ్రీలక్ష్మి

"నీ విడ్డూరం బంగారంగానూ, రేప్పొద్దున్న మొగుడు పాతపడిపోయాడని స్టీలు గిన్నెలకి వేసేస్తావుటే," అంటూ బుగ్గలు నొక్కుకున్నారు ఓల్డు ముత్తయిదువులు.

ప్రేమలో ఇలాంటి విడ్డూరాలు, ఇంతకంటే ఘోరాలూ జరుగుతున్నప్పుడు, మా గన్నుకి మాలతి తప్ప ప్రపంచంలో ఏదీ కనిపించకపోవడంలో ఆశ్చర్యం లేదు. చిన్న సవరణ. మాలతి తప్ప అన్నాను కదూ. తప్పు... మాలతితో పాటు వాడి జీవితంలో ప్రవేశించి వాడి నాశనానికి కారణభూతమైన మరో భూతం ఉంది. మళ్ళీ గన్ కథలోకి వస్తున్నాను.

"ఇప్పుడు అర్జెంటుగా ఏదైనా ఉద్యోగం చూసుకోవాలి," అన్నాడు గన్ స్వప్నలోకం లోంచి భూమి మీదకు దిగుతూ.

"కెప్సీ ఫుడ్స్ కంపెనీ ఇండియాలో బిజినెస్ మొదలుపెడుతోందట. వాళ్ళకి స్మార్ట్, ఇంటెలిజెంట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ కావాలిట," అన్నాను పేపరులో ప్రకటన చూపిస్తూ.

కెప్సీ ఫిలాసఫీ వేరు. వాళ్ళకి వయసు మళ్ళిన, ఎముకలు కుళ్ళిన ముసిలాళ్ళు అక్కర్లేదు. నవతరం, యువతరం, పెప్సీతరం కావాలి. ఈ ముడి వజ్రాలని వాళ్ళు వాళ్ళకి కావలసిన విధంగా సానబెడతారు.

మావాడు స్మార్ట్, ఇంటెలిజెంట్, డేషింగ్, డైనమిక్ - తెలుగులో చెప్పాలంటే కత్తి. మౌర్యా షెరటాన్‌లో మూడురోజులు ఏకధాటి ఇంటర్వ్యూ తర్వాత ఇండియాలో తాము చెయ్యబోయే యుద్ధాలకు కెప్సీ ఈ కత్తిని ఎన్నిక చేసింది. సంవత్సరానికి ఆరు లక్షల జీతం. ఇల్లు, కారు, అమెరికాలో మూడు నెలల ట్రైనింగ్.""

"లేదు. నువ్వు చెప్పొద్దు. ఆ సీతారామా కాఫీ పొడువాయన...."

"ఆయనెవరు."

"మా మావగారు."

"ఆయనకి కాఫీ హోటలుందన్నావు కదా...."

"కాఫీ హోటలుండనీ, కాఫీ పొడుం అమ్ముకోనీ. నాకెందుకు? ఎం.బి.ఎ. అంటే తోకట..." గన్‌ని ఆయన మాటలు ములుకుల్లా బాధిస్తున్నాయి కాబోలు- "తోకంటే ఏవిటో అనుకుంటున్నాడు. తోకతో ఆంజనేయులు లంకని కాల్చేశాడు తెలుసా," అంటూ తోక మహత్యం వివరించి, "మాలతికి చెప్పొద్దు. సీక్రెట్‌గా ఉంచి సర్‌ప్రైజ్ చేద్దాం. నన్ను సెలెక్ట్ చేశారంటే, ఇదంతా నా ప్రయోజకత్వం కాదు. మాలతిని చూసిన వేళావిశేషం," అన్నాడు వాడు డ్రీమీగా ఆకాశంలోకి చూస్తూ.

మూడు నెలల ట్రైనింగులోనూ వాడు అమెరికా, లాటిన్ అమెరికా, యూరోప్ అంతా తిరిగి కెప్సీ ఎలా వ్యాపారం చేస్తుందో స్టడీ చేశాడు. "మై గాడ్! లాటిన్ అమెరికాలో కెప్సీ పళ్ళతోటలు వందలూ, వేల ఎకరాలుంటాయి. అది కంపెనీ కాదు, గవర్నమెంట్లకి గవర్నమెంటు - సూపర్ గవర్నమెంటు," అన్నాడు ట్రైనింగ్ విశేషాలు చెబుతూ.

"ఇంతకీ నువ్వేం చెయ్యబోతున్నావు?"

"అప్పడాలు..."

"అప్పడాలా?"అన్నాను నేను తెల్లబోయి.

"అప్పడాలు," అన్నాడు గన్ కూల్‌గా.

"మూడునెలలు సాముచేసి, మూలనున్న ముసలమ్మని కొట్టినట్టు... మూడు నెలలు ట్రైనింగై... అప్పడాలా?"

"అప్పడాలా అని అలా దాకలా నోరు తెరవకు. అప్పడాలు టో-హోల్డ్. కాలి బొటనవేలు ఆన్చడం మాత్రమే. ఒకసారి బ్రాండ్ పేరు పాపులరైన తర్వాత



ఒడియాలు, ఉప్పు, పప్పు, ఊరగాయలు- అన్నిటిలోకీ పెద్ద యెత్తున దిగుతుంది కెప్పీ..."

మావాడు మార్కెట్ సర్వే చేశాడట. ఇండియాలో అప్పడాల వ్యాపారం అయిదు కోట్లదాకా టర్నోవ రుంది. మరో నాలుగైదు కోట్లు విదేశాలకు ఎగుమతి అవుతుంది. పావలా పెట్టుబడి పెడితే పది రూపా యల లాభం. ప్రస్తుతం ఒకే ఒక బ్రాండు - అప్పడాల రాజుగారి శ్రీ గణేశ్, పెద్ద యెత్తున నడుస్తోంది. కొద్దో గొప్పో ఎగుమతిలో కూడా ఉంది. దాన్ని దెబ్బ తీశా వంటే అప్పడాల వ్యాపారంలో కెప్పీ మానాపలీ ఉ ంటుంది.

మావాడి ఈ ప్రపోజల్ విని కెప్పీ దొరగారు భుజం తట్టి, 'ఎంత ఖర్చయినా ఫరవాలేదు. మనం గెలవాలి. గో ఎ హెడ్,' అని మెచ్చుకున్నారు.

నెహ్రూ ప్లేస్‌లో హెడ్డాఫీసు - శ్రీకాకుళం జిల్లాలో ఓ కుగ్రామంలో పది పదిహేనుమంది వర్కర్లతో అధునాతన ఆటోమేటిక్ అప్పడాల ఫ్యాక్టరీ. రిబ్బన్ కత్తిరిస్తూ ముఖ్యమంత్రిగారు ఘనవిజయం అని నొక్కి వక్కాణించి, విదేశీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు పెరుగుతున్నందుకు సంతోషించి, అప్పడాల తయారీలోనూ, డిజైనింగ్‌లోనూ కంప్యూ టర్లు విరివిగా ఉపయోగించాలని మనవి చేశారు...

"ఇప్పుడు మనం మన ఎడ్వర్టయిజ్‌మెంట్ కేంపేన్‌కి మాడల్సుని సెలక్టు చెయ్యాలి," అన్నాడు గన్ ఓ ఫోటో ఆల్బం ఇస్తూ.

ఫోటోలలోని సుందరీమణులకి ఒంటిమీద జేబు రుమాలంత గుడ్డముక్క తప్ప ఏవీలేదు. ఆ గుడ్డ ముక్క బరువు కూడా ఓపలేనట్టు అష్టవంకర్లు తిరిగి పోయారు వాళ్ళు.

"అప్పడాలకీ, ఈ అర్ధనగ్న సుందరీమణులకీ సంబంధం ఏవిటి?"

"అర్ధనగ్న సుందరీమణులకీ, కూల్‌డ్రింకుకీ సంబంధం ఏవిటి?" ఎదురు ప్రశ్న వేసి, తానే సమా ధానం చెప్పాడు గన్- "సంబంధం ఏవీ లేదు. ప్రకటన



లో అందమైన అమ్మాయి బొమ్మ సెక్సీగా కనిపించగానే ఆహా అని నోరు తెరిచి చూసి, ఆ తర్వాత అది కూల్‌డ్రింకా, షాంపూయా, అప్పడాలా అని చూస్తాడు ఎవడైనా. అదే నీ మొహం, నా మొహం అయితే, కూల్‌డ్రింక్ కోసం వచ్చినవాడు జీవితం మీద విరక్తి పుట్టి, మంచినీళ్ళు కూడా మానేసి ప్రాణత్యాగం చేస్తాడు. అదీ ఎడ్వర్టయిజ్‌మెంట్ రహస్యం.''

ఎడ్వర్టయిజ్‌మెంట్ గొప్పతనం నాకూ తెలుసు. ఆడో, మగో తెలియని 'వాణ్ణి' చూసి ఆడా, మగా- ఇద్దరూ గుండెలు బాదుకుని మూర్ఛపోవడం నేనూ చూశాను. వాడికి ఓ పది ఫోటోలు ఇచ్చి, "మిగిలిన ఫోటోలు ఉంచు. కొంచెం వివరంగా స్టడీ చెయ్యాలి," అన్నాను డ్రాయరులోకి తోస్తూ.

త్వరలోనే కప్పడాల ఎడ్వర్టయిజ్‌మెంట్ మొదలైంది. "అమ్మా, అప్పడం వెయ్యి..." ఉదయమే టీవీలో మొదలవుతుంది.

"ఊఁహూఁ అప్పడం అనకూడదు, కప్పడం అనాలి."

"ఎందుకు?"

''ఎందుకంటే, కెప్సీవారి కప్పడాలు వట్టి అప్పడాలు కావు. వాటిలో మన ఆరోగ్యానికీ, పోషణకూ అవసరమైన ఇరవైతొమ్మిది విటమిన్లు, ముప్ఫయ్యారు మినరల్సు ఉన్నాయి...''

కప్పడాలు తినేసి ఆ కుర్రాడు క్రికెట్‌లో ఫస్టు వస్తాడు. చదువులో ఫస్టు వస్తాడు.

'మమ్మీ, థాంక్స్,' అంటాడు మూడడుగుల వెండి కప్పు అందిస్తూ.

'నాకు కాదు... దీనికి,' అంటూ కప్పడాల పేకెట్ క్లోజప్‌లో చూపిస్తుంది తల్లి.

ఆ తర్వాత రబ్బరుబొమ్మలాంటి తల్లి, దున్నపోతులాంటి తండ్రి, ఫుట్‌బాల్‌లాంటి కుర్రాడు నవ్వుతూ, తుళ్ళుతూ ఫ్రేమ్‌లో కనిపిస్తారు. 'తెలివైన పెళ్ళాలు/తల్లులు తమ మొగుళ్ళకి/పిల్లలకి కప్పడాలే ఎంచుకుంటారు,' అని వినిపిస్తుంది.

దీనికి కాంట్రాస్టుగా మరో ఎడ్వర్‌టైజ్‌మెంట్..

కుర్రాడు తీవ్రజ్వరంతో మగతగా పడి ఉంటాడు. థర్మామీటరులో పాదరసం జుయ్యిన పరిగెడు తుంది. డాక్టర్ పెదవి విరిచి, నిట్టూర్చి, బేగ్ తీసుకెళ్ళి పోతుంటే, "డాక్టర్, బాబుకేమైంది'' అంటూ తల్లి ఆత్రంగా అడుగుతుంది.

"ఫుడ్ పాయిజనింగ్ అయింది. కుర్రాడు ఏం తిన్నాడు'' అని అడుగుతుంటే శ్రీ గణేశ్ అప్పడాల పేకెట్ టేబుల్ మీద అస్పష్టంగా కనిపిస్తుంది.

"కొంపతీసి...''

"అవును డాక్టర్. సాంబార్‌లో అప్పడాలు...''

'చేతితో చేసిన అప్పడాలలో అనేక రకాలైన హానికారక క్రిములుంటాయి. కలరా, టీబీ, టైఫాయిడ్, కేన్సర్‌లాంటి భయంకరమైన వ్యాధులు కలుగజేస్తాయి. అందుకే తెలివైన తల్లులు మిషిన్ మీద తయారయ్యే కెప్సీవారి కప్పడాలే తమ పిల్లలకి ఎంచుకుంటారు,' అని డాక్టర్ లెక్చరిస్తుండగా థర్మామీటరు ఠప్పున పేలిపోతుంది. దీపం ఆరిపోతుంది. కుర్రాడు మెడ వాల్చేస్తాడు. తల్లి గొల్లుమంటుంది. డాక్టర్, 'కెప్సీవారి కప్పడాలు తింటే ఈ కుర్రాడు ప్రాణాలు నిలిచేవి,' అని కళ్ళజోడు తీసి క్లోజప్‌లో ఏడుస్తాడు.

అలా ప్రారంభమైన కప్పడాల ప్రచారం త్వరలోనే జోరు అందుకుంది. ఇండియా, టింబక్టూ క్రికెట్ మేచ్ స్పాన్సర్ చేసింది కెప్సీ.

ఓవర్‌కి, ఓవర్‌కి మధ్య, 'ఛలో అజార్, కప్పడం ఖాయేంగే,' అంటూ సచిన్, 'ఛలో సచిన్,' అంటూ అజహరుద్దీన్ - ఇద్దరూ వంద ఓవర్ల లోనూ వంద సార్లు బేట్లు విసిరేసి కప్పడాల మీది కెగబడతారు (మేచ్ అయ్యేటప్పటికి కప్పడాల సెంచరీలు కొట్టి అజహరుద్దీన్ రెండు పరుగులతోనూ, సచిన్ టీమ్‌లో అత్యధిక పరుగులు- తొమ్మిది పరుగులు తీసి



ఔటయ్యారు).

క్రికెట్ పోటీలే కాదు, అందాల పోటీలే కాదు...

స్టాకిస్టులకి కార్లూ, మోటారు సైకిళ్ళు బహుమతులు...

లక్కీ విజేతలకు కిలోల బంగారం, డిస్నీయాత్ర సినిమా స్టార్‌లతో ఇంటర్వ్యూలు, డిన్నర్లూ..

స్కూల్లో పిల్లలకి ఉచితంగా కప్పడాల పేకెట్లతో పాటు మెడోనా, మైఖేల్ జాక్సన్‌ల ఫోటోలు...

రేపర్లకి బదులు అర్ధ నగ్న సుందరీమణుల చిత్రాలు..

అది వట్టి ప్రచారం కాదు, మనుషుల్ని కాగితమ్ముక్కల్లా గాలిలోకి విసిరేసే సుడిగాలి. అడ్డం వచ్చిన దాన్నల్లా ముంచేసే ఉప్పెన... టైఫూన్... టార్నడో... హరికేన్... అప్పడాల భోక్తలకు ఊపిరి పీల్చుకునే వ్యవధి లేకుండా, నిలిచి ఆలోచించే అవకాశం ఇవ్వకుండా... టీవీ, రేడియో, సినిమాపత్రికల్లో... ఇరవై నాలుగు గంటలూ ప్రకటనల హోరు.

ఏ... ఫర్ ఏపిల్, బి... ఫర్ బాల్..., కె.... ఫర్ కప్పడం... నర్సరీ పిల్లలు పాడసాగారు.

ఏడాది తిరిగేటప్పటికి తెలుగుభాషలో 'అప్పడం' పదం మాయమై 'కప్పడం' పదం మిగిలింది.

ఈ ప్రచారయుద్ధం ఇలా కొనసాగుతుండగా, హిందూ దేవుళ్ళని అప్పడాలు అమ్ముకోవడానికి ఉపయోగించి అవమానిస్తున్నారనీ, వెంటనే శ్రీ గణేశ్ బ్రాండును ఆపు చెయ్యాల్సిందనీ మహారాష్ట్ర నుంచి ఓ శాస్త్రిగారు కోర్టులో కేసు వేశారు. గణేశ్ బొమ్మా, పేరూ వాడకూడదని హైకోర్టు స్టే ఇచ్చింది. అప్పడాల రాజుగారు అతి కష్టం మీద స్టే వెకేట్ చేయించారు. ఈలోగా కేరళలో అప్పడాల ఫుడ్ పాయిజనింగ్ కేసు... ఆ కేసు చూపించి అన్ని దేశాలు ఇండియా నుంచి అప్పడాల దిగుమతులు నిషేధించాయి. దీనంతటి వెనకాల కెప్పీ హేండుందని వేరే చెప్పక్కర్లేదు.

హిట్లర్ పోలెండు మీద బ్లిట్జ్‌క్రీగ్ చేసినట్టు, కెప్పీ అప్పడాల రాజుగారి మీద మెరుపుదాడి చేసేటప్పటికి ఆయనకేం పాలుపోలేదు. అసలు యుద్ధం ఎలా ప్రారంభమైనదీ, ఎలా జరుగుతున్నదీ అంతు చిక్కలేదు. ఆయన కెప్పీ దెబ్బతో అదిరి ప్రచార రంగంలోకి దిగారు. కానీ, సముద్రాల హోరులో కూనిరాగంలా ఆ గొంతుక ఎవరికీ వినిపించలేదు. ఆ ఖర్చులు తట్టుకోలేక కాబోలు - చివరికి అదీ ఆగిపోయింది.

యుద్ధం ఎంత హఠాత్తుగా ఆరంభమయిందో అంత హఠాత్తుగానూ ముగిసింది. అప్పడాల అమ్మకాలు పడిపోవడంతో శ్రీ గణేశ్ తెల్లజెండా ఎత్తేసింది. అప్పడాల రాజుగారు మొహం చూపించలేక తన తరపున సంప్రతింపులు జరపడానికి వకీలు నటరాజన్ అయ్యర్‌గారిని ఢిల్లీ పంపారు. కెప్పీ సుప్రసిద్ధ న్యాయవాది టోపీవాలాని తమ వకీలుగా నియమించింది. ఆయన గంటకు యాభైవేలు తీసుకునే క్లాస్ లాయరు. నటరాజన్ అయ్యర్‌గారు ఆయన ముందు నిలబడ్డానికే భయపడ్డారు.

కెప్పీ విధించిన షరతులన్నీ అంగీకరించి, అప్పడాల రాజుగారు కెప్పీ దొరగారి కాళ్ళ ముందు తన కిరీటం పెట్టి, ఆయన దయతో ఇచ్చిన భరణం తీసుకుని రాజ్యం అప్పజెప్పేశారు. శ్రీ గణేశ్ బ్రాండు మూతపడింది.

మొదటి సంవత్సరం అయిదుకోట్ల నష్టం వచ్చింది కెప్పీ కంపెనీకి. అయితేనేం? అప్పడాల మార్కెట్లో ఎనభై శాతం కప్పడాల పరమైపోయింది. కెప్పీ బ్రాండు పేరు ప్రతీనోటా నానుతోంది. శహబాస్ అని గన్ భుజం తట్టి జీతం రెట్టింపు చేశారు. మొదట మార్కెట్ గుప్పెట్లోకి తెచ్చుకోవాలి. లాభాలు అవే వస్తాయని కెప్పీకి తెలుసు.

★ ★ ★

ఈ అప్పడాల యుద్ధంలో ఎంత మునిగిపోయినా, గన్ మాలతిని మరచిపోలేదు. కలవడం వీలు పడకపోయినా, అప్పుడప్పుడూ మాలతితో ఫోనులో మాట్లాడుతూనే ఉన్నాడు.

గడువు ముగుస్తోందనగా ఓరోజు మాలతి దగ్గర నుంచి ఫోన్ వచ్చింది. "నాన్నగారి ఆరోగ్యం బాగోడం

లేదు. నువ్వు ఒకసారి వస్తే మంచిదేమో,'' అంది దిగులుగా.

ఈ విషయం నాకు చెప్పి, ''ఈమధ్య నాలుగైదు నెలల నుంచి మాలతి దిగులుగా ఉన్నట్టు అనిపిస్తోంది. ఎంత అడిగినా కారణం చెప్పలేదు. బహుశా ఇందుకేమో. మనం వెళ్ళాలి,'' అన్నాడు గన్ ఆందోళనగా.

''మనం?''

''నువ్వూ, నేనూ- నీకంటే ఆప్తులెవరున్నారు పెళ్ళి విషయం మాట్లాడ్డానికి.''

''పెళ్ళి విషయం మాట్లాడ్డానికి... ఇది రాంగ్ టైమేమో?''

''రాంగ్ టైమ్ ఏవిటి? రైట్ టైమే. ఆయన పోతే ఎవరితో మాట్లాడతాం,'' మావాడు లాజికల్‌గా ఆలోచిస్తాడు.

''సరే, పద.''

మాలతి వాళ్ళ ఇల్లు పాతకాలం బంగ్లా. ముందు విశాలమైన ఆవరణ. అంతా నిశ్శబ్దంగా వుంది.

మేం లోపలికి వెళ్లబోతుంటే, లోపల నుంచి డాక్టరుగారు, ఆయన పెట్టె పట్టుకుని ఒక నౌకరు, అతని వెనకాల మాలతి వచ్చారు.

''వచ్చావా?'' అంది మాలతి గన్‌ని చూసి. ఆమ్మాయి మొహంలో ఉత్సాహం లేదు. కొండంత బరువు మోస్తున్నదానిలా కుంగిపోయి ఉంది.

''ఎలా ఉంది నాన్నగారికి?''

''బీపీ ఎక్కువగా ఉంది. పద, మేడ మీద గదిలో ఉన్నారు.''

మేడమీద గదిలో పాతకాలపు పందిరిమంచం మీద పడుకుని ఉన్నారు ఆయన. మంచం వెనకాల, గాంధీగారు రాట్నం నడుపుతున్న నిలువెత్తు పెయింటింగ్ గోడకి వేళ్ళాడుతోంది. దగ్గరకు వెళ్ళి మెల్లగా లేపి, చెవిలో ఏదో చెప్పింది మాలతి.

''నల్లగా నిగనిగలాడుతూ చీంబోతులా ఉండే వాడు ఎలా చిక్కిపోయాడో,'' అన్నాడు గన్ దిగులుగా.

''ష్... ఇలాంటి సమయాల్లో అలాంటి భాష వాడకూడదు.''

''నిజం. మొదట చూసినప్పుడు...''

''... ష్''

ఆయన గన్‌ని దగ్గరకు రమ్మన్నట్టు చెయ్యి ఊపారు. వాడు వెళ్ళి ఆయన పక్కన కూర్చున్నాడు. ఆయన వీడి చెయ్యి తన చేతిలోకి తీసుకుంటూ, ''చూడు నాయనా, ఈ ఇల్లూ నౌకర్లూ చూసి నువ్వు నాకేదో బాగా ఆస్తి ఉందనుకోవచ్చు. ఒకప్పుడుండేది. సిరి వచ్చినప్పుడు కొబ్బరికాయలో నీళ్ళలా వస్తుం దంటారు. అలాగే వచ్చింది. కరి మింగిన వెలగ పండులా చూస్తుండగానే అలాగే హరించుకుపోయింది. ఇల్లు కూడా తాకట్టులో ఉంది. ఉన్న ఒక్క కూతురి పెళ్ళీ వైభవంగా చేద్దామనుకున్నాను కానీ...'' ఆయన గొంతు మూగబోయింది. మాలతి కళ్ళు తుడుచు కుంది. ''నేనెప్పుడూ తెలిసి ఎవర్నీ మోసం చెయ్యలేదు. అసత్యం చెప్పలేదు. ఇప్పుడు నీకూ అసత్యం చెప్పలేను. నేను... నేను... ఈరోజు ఏవీ లేనివాణ్ణి...''

అందరి కళ్ళూ చెమ్మగిల్లాయి.

''మాలతిని నేను పెళ్ళాడతానన్నప్పుడు మీ ఆస్తిపాస్తుల గురించి ఆలోచించలేదు. ఇప్పుడూ ఆలో చించడం లేదు. నాకు కావలసింది మాలతి. ఆస్తి కాదు. దేవుడు దయవల్ల నాకే లోటూ లేదు. నేను...''

మావగారు అల్లుడి మాటకు అడ్డువస్తూ, ''అంత కన్నా ఏంకావాలి? నా కూతురు అదృష్టవంతురాలు,'' అన్నారు ఆనందంగా. మాలతి ఆరాధనగా చూసింది.

అంతా తేలిగ్గా నిట్టూర్చారు.

కథ సుఖాంతం కాబోతోంది.

''సార్! వడ్డిస్తున్నా,'' అన్నాడు అయ్యరు హుషారుగా.

''పదండి. ఇవ్వాళ అంతా కలిసే భోంచేద్దాం,'' అన్నారు మావగారు లేస్తూ. గన్ మాటలతో ఆయనకు కొండంత బలం వచ్చి నట్టుంది.



"మీరిక్కడే భోం చెయ్యండి. కదలొద్దు," అని అల్లుడు అభిమానంతో ఎంత వారిస్తున్నా వినక ఆయన కూడా మెట్లు దిగి డైనింగ్ హాల్లోకి నడిచి వచ్చారు.

''నాకు బుధవారం - ఇవ్వాళ నేను భోం చెయ్యను,'' అన్నాను నేను.

"అదేవిటి? శుక్రవారాలు, శనివారాలు విన్నాను కానీ, బుధవారం భోంచెయ్యకపోవడమేవిటి,'' అన్నారు మావగారు.

బుధవారం నా పెళ్ళయిన రోజు. ప్రతీ బుధ వారం భోంచెయ్యను. మళ్ళీ జన్మలోనైనా బుద్ధి రావా లని వ్రతం ఉంటాను. అదంతా ఆయనకి చెప్పడం ఇష్టంలేక, "అదో సెంటిమెంటు,'' అన్నాను.

"తవరికి ఇడ్లీ తెస్తునా?" అన్నాడు అయ్యరు.

"తీసుకురా! సాంబారొద్దు. సెనగపిండి చట్నీ తీసుకురా!''

అయ్యరు వడ్డించే ప్రయత్నంలో లోపలికి వెళ్ళాడు. మామా అల్లుళ్ళిద్దరూ నన్ను మర్చిపోయి కబుర్లు చెప్పుకుంటుంటే, సిగరెట్ కాల్చుకోవాలన్న నెపంతో డైనింగ్ హాలులోంచి ముందు హాలులోకి వచ్చి, సిగరెట్ అంటిస్తుంటే, "బాబుగారి మొహంలో సాన్నాళ్ళ తర్వాత నవ్వు చూశాను," అన్న మాటలు వినిపించి వెనక్కు తిరిగాను.

పాత సినిమాల్లో జమీందారుగారి నౌకరు పాత్రలో ఏ పెరుమాళ్ళుగారినో మీరు చూసే ఉంటారు. విశ్వాసపాత్రులైన పెరుమాళ్ళుగారికి ఇల్లూ, వాకిలీ, పెళ్ళాం పిల్లలూ, కష్టాలు సుఖాలూ ఉంటాయో, ఉండవో తెలియదు కానీ, జమీందారుగారింట్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా, సుఖం వచ్చినా, రాత్రీ పగలూ పై టవలుతో కళ్ళొత్తుకుంటూనే ఉంటాడు.

ఇలా పై టవలుతో ఆనందభాష్పాలు ఒత్తు కుంటున్న అతని భుజం మీద చెయ్యేసి, "ఏవిటి పెరుమాళ్ళూ,'' అన్నాను.

"బాబుగారికి నా పేరెలా తెలుసు?''

"ఊహించానులే కానీ, అయ్యగారికేం అనా రోగ్యం?''

''మనోవ్యాధి బాబూ! రాయిలాంటోడు. ఆయనకి రోగవేంటి? రాత్రీపగలూ మరలా తిరిగే వోడు. ఆయన పేరు సెప్పుకుని అయిదారు వేల మంది కూడు తింటుండేవారు. ఆయన కూలి పోయాడు. ఆళ్ళ నోట్లో మన్నడ్డాది'' పెరుమాళ్ళు కళ్ళొత్తుకున్నాడు.

"ఏమైంది పెరుమాళ్ళూ?''

"ఏమైందంటే ఏం జెప్పేది బాబూ! ఎదవ లోకం. ఎదవ మనుషులు. థూ....'' అని ఉమ్మేసి, "దరమ ప్రభువులు,'' అన్నాడు అయ్యగారు గుర్తుకొచ్చి కళ్ళొత్తు కుంటూ.

"ధర్మాత్ములకి అన్యాయంచేసే దుర్మార్గులెవ రుంటారు పెరుమాళ్ళూ.''

"దరమరాజుకి దుర్యోదనుడు లేడా? రావుడికి రావణాసురుడు లేడా? అక్కడ సివరికి దరమం గెలిసింది. ఇక్కడ అదర్మం గెల్సింది. అదీ తేడా.''

"పెరుమాళ్ళూ?''

"బాబూ...''

"ముసుగులో గుద్దులాట మాని అసలు విషయం సూటిగా కుండ బద్దలు కొట్టినట్టు చెప్పు,'' పెరు మాళ్ళు రెండు చేతులూ పట్టుకున్నాను.

పెరుమాళ్ళు ఆగిపోయాడు, "తవరలా సేతు లట్టుకుంటే నా నోరు పెగల్దు.''

కళ్ళొత్తుకుంటేగానీ డైలాగు చెప్పలేడు కాబోలు పెరుమాళ్ళు.

"చేతులొదిలేస్తా కానీ మాట్లాడ్డం మానకు.''

పెరుమాళ్ళు చెప్పేది వింటుంటే కుండ పగిలి నట్టు గాదు, బాంబు పేలినట్లయింది.

"అయ్యో'' అని మూలిగి ఎగిరి గంతేశాను.

"ఏంటి బాబూ తేలు కుట్టినట్టు అలా తెంయి మంతన్నారు''

"ఒక తేలు కాదు, అరడజను తేళ్ళూ, డజను మండ్రగబ్బలూ...'' డైనింగ్ హాల్లోకి పరిగెట్టాను.

నేను అడుగు పెట్టేసరిగి డైనింగ్ హాల్ నవ్వులతో

కళకళలాడుతోంది. మావగారు, పక్కన మాలతి, ఎదురుగా గన్- గన్ ఏదో జోక్ పేల్చినట్టున్నాడు. వాళ్ళు పగలబడి నవ్వుతున్నారు.

దీన్నే కాబోలు వేదాంతులు 'క్షణికానందం' అంటారు. ఆకాశంలోకి తేలిపోతున్న ఈ ఆనందపు బుడగని సూదుచ్చుకు గుచ్చేసి ఠప్పున పేల్చేయడానికి సిద్ధంగా ఉన్నాడు దేవుడు. ఆయన లీలలు తెలుసుకోవడం ఎవరి తరం?

నేను డైనింగ్‌హాల్లోకి అడుగుపెడుతుంటే, మా పక్క నుంచి వెండి బకెట్టుతో సాంబారు తీసుకొస్తూ అయ్యరు, అతని పక్కనే పెద్ద పళ్ళెంలో అప్పడాలతో బాలమురుగన్‌లాంటి బుల్లి అయ్యరు ప్రత్యక్షమయ్యారు.

ఎర్రగుడ్డ చూసి ఆంబోతు బెదిరినట్టు, అప్పడాల పళ్ళెం చూస్తూనే గన్ అదిరిపడ్డాడు.

"అప్పడాలా?"

"అప్పడాలు- ఏం?" అన్నారు మావగారు, అల్లుడు బాధ అర్థంకాక.

"మీరు... మీరు... అప్పడాలు తింటారా?" మావగారి అనారోగ్య రహస్యం బోధపడి విచారంగా తలూపాడు గన్.

"అప్పడాలు తింటే కలరా, టైఫాయిడ్, జాండీస్, కేన్సర్, ఎయిడ్స్..."

"ఎయిడ్స్?"

"ఎయిడ్స్ కూడా.... అంచేత తెలివైన తల్లులు/పెళ్ళాలు తమ పిల్లలకి/మొగుళ్ళకి కేప్పీవారి కప్పడాలే ఎంచుకుంటారు," మాలతి కేసి నవ్వుతూ చూస్తూ, ప్రకటన కొంచెం ఆశువుగా పొడిగించాడు- ..."తెలివైన కూతుళ్ళు తమ తండ్రులకి కూడా..."

మాలతి మొహం చిట్లించింది- "ఎవరు చెప్పారు నీకు?"

"ఒకళ్ళు చెప్పేదేవిటి మేమే అందరికీ చెబుతాం. మాలతీ, నా గురించి ఇంతవరకూ, చెప్పలేదు కదూ. సర్‌ప్రైజ్ చేద్దావని సస్పెన్సులో ఉంచాను. కేప్పీ ఇండియాకి నేను చీఫ్‌ని..."

"గ...న్...." నేను కంగారుగా వాడికి అడ్డుపడ్డాను.

గన్ నా మాట వినిపించుకునే స్థితిలో లేడు. ఎన్నాళ్ళ నుంచో అణచిపెట్టిన ఉత్సాహం సోడాబుడ్డి లోంచి సోడా తన్నుకొచ్చినట్టు తన్నుకొస్తోంది.

"ష్" అని నా నోరు మూసి, మాలతి కేసి తిరిగి, "మాలతీ, కేప్పీ గురించి నీకు తెలుసా! కేప్పీ దొరగారు చిటికెనవేలు కదిపితే గవర్నమెంట్లు కూలిపోతాయి. రాత్రికి రాత్రి కొత్త గవర్నమెంట్లు లేస్తాయి. అలాంటి కంపెనీకి అప్పడాల రాజులు, ఒడియాల జమీందారులూ ఒక లెక్కా? ఉఫ్‌మని ఊదానంతే... అప్పడాల రాజుగారి టోపేరం ఠప్పున లేచిపోయింది... ఫినిష్... హ్హా.... హ్హా.... హ్హా...!"

అల్లుడు మాట మాట్లాడుతుంటే మావగారికి బీపీ రొండొందలకు పెరిగింది కాబోలు. ఆవేశంతో నోరు పెగలక మలేరియా జ్వరం వచ్చినవాడిలా కుర్చీతో సహా గజగజ వణకసాగారు. అలా వణికి వణికి, చివరకు తనను తాను అదుపులోకి తెచ్చుకుని గర్జించారు.

"మీర్ జాఫర్."

గన్‌ది మన హైటెక్ ముఖ్యమంత్రిగారి పాలిసీ. చరిత్ర, సాహిత్యంలాంటివి శుద్ధ వేస్టనీ, అవి చదవడం వల్ల నష్టమే కానీ లాభంలేదని వాడి నమ్మకం. ఈస్టిండియా కంపెనీ ఇండియాని మింగేయడంలో మీర్ జాఫర్ పాత్ర గురించి వాడు వినలేదు.

"మీర్ జాఫర్?" అన్నాడు మావగారికేసి తిరిగి అర్థంకాక.

"జయచంద్."

"జయచంద్?"

గన్ చెవిలో మెల్లగా చెప్పాను - "జయచంద్... సంయుక్త తండ్రి... పృథ్వీరాజ్ మావగారు..."

"అయితే, ఆయన జయచంద్, నేను పృథ్వీరాజ్ అవ్వాలి కదా..." గన్‌కి చిన్నప్పుడు



చదివిన కథ గుర్తు కొచ్చినట్టుంది- "...ఇప్పుడు నేను సంయుక్తని గుర్రమెక్కించుకు పారిపోవాలా?"

సంయుక్త పృథ్వీరాజుతో లేచిపోవడానికి సిద్ధంగా లేదు.. కాలుతున్న కాగడాలా లేచి నిలబడి బాంబు పేలినట్టు పేలింది- "గెటౌట్..."

మాలతి అలా అనగానే గన్ స్టన్నయిపోయి పిచ్చి చూపులు చూడసాగాడు.

ఒక పక్క అయ్యరుగారు వేడివేడి సాంబారు నెత్తి మీద ఒంపెయ్యడానికి సిద్ధంగా ఉన్నాడు. మరోపక్క బుల్లి అయ్యరు అప్పడాల పళ్ళెం విష్ణుచక్రంలా గిరగిరా తిప్పుతున్నాడు. శత్రు కదలికల్ని ఓ కంట గమనిస్తున్న నేను, భుజం మీద బుసకొడుతున్నట్టు వెచ్చగా గాలి తగిలితే, ఉలిక్కిపడి వెనక్కు తిరిగాను.

"బాబూ, నాక్కోపం వస్తే మనిషిని కాను. మర్యాదగా ఎల్లిపోండి..." పెరుమాళ్ళు చెస్టు పొంగించి ఆవేశంతో రొప్పుతున్నాడు. అతని ప్రక్కన తోటమాలి గునపంతోనూ, పనిమనిషి చీపురుతోనూ నిలబడి ఉన్నారు. క్షణంలో చుట్టుపక్కల ఆడాళ్ళు నలుగురైదుగురు అప్పడాల కర్రలు, గరిటెలు, చేటలు- ఏ ఆయుధం దొరికితే ఆ ఆయుధం తీసుకు వచ్చేశారు.

మరింక ఆలస్యం చెయ్యకుండా, నమస్కార బాణాలు వదులుతూ, శత్రుసైన్యం మధ్య నుంచి గన్ని కారు దగ్గరికి ఈడ్చుకొచ్చాను. అప్పటికి తేరుకున్నాడు వాడు- "ఏమైంది నేనేమైనా తప్పు మాట్లాడానా? వాళ్ళకి పిచ్చెక్కిందా?"

"ఏమైతేనేం విధి లిఖితం- మాలతిని మర్చిపో..."

"మర్చిపోనా?"- ఎర్రగా కాలేసిన అట్లకాడతో వాత పెట్టినట్టు కెవ్వుమన్నాడు. "నన్ను.. కుక్కని... తరిమేసినట్టు అలా తరిమేసిందేవిటి?" వాడి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

చేదునిజం వాడికి చెప్పక తప్పదు. మెల్లగా ప్రారంభించాను- "...మీ మావగారికి బట్టలకొట్టో, కాఫీ హోటలో... సీతారామా కాఫీ పొడుం కొట్టో... ఏదో ఉందన్నావు కదా."

"...ఆ లుంగీ, ఆ పొట్టా... ఆ మాటలు... ఎం.బి.ఏ. అంటే తోకట... గల్లాపెట్టె దగ్గర చిల్లర లెక్కెట్టుకునే వాడిలా ఆ మొహం చూసి అలా అన్నాను కానీ ఆయనేంజేస్తాడో నాకు తెలియదు..."

నేను నిట్టూర్చాను. "ప్రేయసి వెనకాల ఓ పటాలం ఉంటుందిరా - వాళ్ళ గురించి కూడా ఆలోచించాలిగా అని చిలక్కి చెప్పినట్టు చెప్పాను- విన్నావా?"

"దానికీ, దీనికీ సంబంధం ఏమిటి?"

"దానికీ, దీనికీ సంబంధం ఏవిటంటే..." ఎందుకైనా మంచిదని వాటర్ బాటిల్ అందుకుని, వాడి మొహం చూడటానికి ఇష్టంలేక కళ్ళు మూసుకు చెప్పాను- "...నువ్వు మట్టి కరిపించిన అప్పడాల రాజుగారే నీ మావగారు..."

"అయ్యో!" అన్న కేక, వెంటనే దబ్బుమని శబ్దం వినిపించింది.

నేను నిట్టూర్చి కళ్ళు తెరవకుండానే వాటర్ బాటిల్లో నీళ్ళు చల్లసాగాను. ❀



*తోలేటి జగన్మోహనరావు 1945 డిసెంబర్ 2న జన్మించారు. వీరి మొదటి కథ మనుషులు చేసిన దేవుళ్ళారా 1977లో ఆంధ్రజ్యోతి వారపత్రికలో అచ్చయింది. మూడు కథా సంపుటాలు, రెండు వ్యాస సంపుటాలు ప్రచురించారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పదవీ విరమణ చేశారు. నివాసం హైదరాబాదు.*

## "Creating Equity For The Future"
### Since 1982

We invest in Real Estate.
We take pride in multiplying your assets.
We stand strong on our commitment.
Let us work for you!



***My Heartiest Congratulations and Best Wishes to***

# TANA

***in its efforts to serve the social, cultural and educational needs of the Telugu community in North America and across the world!***

***Chowdary 'Charlie' Yalamanchili***
***President***

CNC INVESTMENTS LTD LLP

**4420 FM 1960 West, Suite 224**
**Houston, TX 77068**
**(281) 444-1585 Phone**
**(281) 444-1538 Fax**
**www.cncinvestments.com**
**charliey@cncinvestments.com**

MOVERS.Com™

For All Your Moving Needs

**Over 18 Years of Experience in the Moving Industry**




## Local Movers

## Long Distance Movers






## Auto Shipping

## International Movers



# For FREE Moving Quotes

**Call Us:**
**1-866-343-1243**

**Visit:**
**WWW.MOVERS.COM**